Vadrevu Ch Veerabhadrudu

THE SECRET HIEROGLYPH

Selected Poems from

Neetirangula Chitram

A bilingual edition



Vadrevu Ch Veerabhadrudu

THE SECRET HIEROGLYPH

Selected Poems from

Neetirangula Chitram

A bilingual edition

The Secret Hieroglyph

Selected Poems from *Neetirangula Chitram*

A bilingual edition

Translated from Telugu by the poet himself

Vadrevu Ch Veerabhadrudu

November, 2026

Cover painting in watercolor and cover design,
composing and lay-out
Vadrevu Ch Veerabhadrudu

e-book released by
Vadrevu Ch Veerabhadrudu
First Floor, House No.56, Navodaya Colony
Gudimalkapur, Mehdipatnam
Hyderabad, Telangana state, 500 028
chinaveera@gmail.com
mobile: +91 94909 57129

For more resources please visit:
www.chinaveerabhadrudu.in

To Raji and Sridhar

వరసగా

బహుశా బుల్లేషాకే తెలుసు	12
అచ్చం నా కవిత లానే	14
తల్లకిందులైన పద్యం	16
ప్రతి ఉదయం ఒక వేదవాక్యం	18
కవులేం చేస్తారు	20
కాపాడుకోవలసిన పద్యం	22
రోజూ పొద్దున్నే	24
చంద్రుడింకా ఆకాశంలో	26
ఆమెకి తెలిసిందేదో మాకు తెలియలేదు	28
ఆంటోనియో మచాడో	30
సామల సదాశివ	32
చినువా అచెబె	34
షంషాద్ నీ పాట	36
చలం, సౌరిస్	38
చిత్రకారుడు టాగోర్	40
త్రిపుర	42
బితొవెన్	44
ఇస్మాయిల్	46
ఒక పసుపురంగుకల	48
చిగురించడం మానలేదు	50

Contents

Only Bulleh Shah Knows	13
Just Like My Poem	15
The Poem Turned Upside Down	17
Every Dawn Is a Vedic Verse	19
What Do Poets Do?	21
A Poem to Safeguard	23
Every Morning	25
While the Moon Is Still High	27
What She Knew, We Never Learned	29
Antonio Machado	31
Samala Sadasiva	33
Chinua Achebe	35
Shamshad, Your Song	37
Chalam and Souris	39
Tagore, the Painter	41
Tripura	43
Beethoven	45
Ismail	47
A Yellow Dream	49
Still Putting Forth Leaves	51

ప్రాపంచిక పరాజయం ఒక సౌభాగ్యం	52
గోధూళివేళ	54
అదే ఉన్మత్తత, అదే ప్రశాంతత	56
పూసిన పువ్వు చుట్టూ	58
యుద్ధం గురించి	60
నునులేతప్రభాతవేళ	62
ఆగలేని తంత్రులపకంపన	64
రహస్య చిత్రలిపి	66
ప్రియదేహాలు దగ్గరవుతున్నట్టు	68
మరొక ప్రయాణం మొదలు	70
తీరికలేనంత తీరిక	72
మా వూళ్లో మా చిన్నప్పటి ఇంటిచుట్టూ	74
వసంతం నగరాన్ని జల్లెడ పట్టింది	76
మెంగ్ హావోరానూ, నేనూ	78
ఆఫీసులో పనిమధ్య	80
గూగుల్ ఎర్త్ లో కనబడని దేశం	82
తెల్లవారుజాము మూడున్నర	84
నగరం పూర్తిగా నిద్రపోయాక	86
మాగ్రామదేవతను నీళ్ళతో అభిషేకించాను	88
మబ్బులు సరిదిద్దాయి	90
రాత్రంతా వ్యాకుల రాగం	92
ఉస్మాన్‌సాగర్ ఒడ్డున	94

Dust of Shiraz 53
The Cow-Dust Hour 55
The Same Frenzy, the Same Calm 57
Around the Blossomed Flower 59
About War 61
In the Tender Dawn 63
After the Bird Took Flight 65
The Secret Hieroglyph 67
The Sudden Downpour 69
Another Journey Begins 71
A Leisure Beyond Leisure 73
Around My Childhood Home 75
Spring Has Sifted the City 77
Meng Haoran and I 79
In the Office, Amidst Work 81
A Country Unseen on Google Earth 83
Three-Thirty in the Morning 85
Once the City Is Fast Asleep 87
I Bathed Our Village Goddess 89
The Clouds Have Set You Right 91
A Raga of Restless Longing 93
On the Banks of Osman Sagar 95

ఈ నిప్పునెవరు ఎప్పుడు రగిలించారో 96
దీపంలో ఉన్నదే శలభంలోనూ వున్నది 98
నీటిరంగుల చిత్రం 100
వేపపూల తీపిగాలి 102
అప్పుడప్పుడనిపిస్తుంది 104
ఇద్దరు స్త్రీపురుషులు ప్రేమలో పడ్డప్పుడు 106
ఒట్టి మరక 108
కాఫ్కాకథలోలాగా 110
ఒక సంకోచం, ఒక వ్యాకోచం 112
కలచెదిరిపోయాక 114
ప్రేమోదంతం ముగిసిపోయాక 116
ప్రేమానంతర ప్రపంచం 118
బతుకు ఫలప్రదం కావడమంటే 120
మట్టికీ, సూర్యుడికీ మధ్య 122
ఏమి లాభం? 124
చిత్తమణిగే చోటు 126
గగనానికి, ఇలకు 128
ఔషధం నువ్వు సేవించాలి 130
మెరుగైన బేరం 132
నా ఆరాటమిదే 134

Who Kindled This Fire, and When? 97
What is in the Lamp is in the Moth 99
A Dialogue with Water 101
Neem Blossom Scent 103
At Times It Seems 105
When a Man and a Woman Fall in Love 107
A Mere Stain 109
As in Kafka's Story 111
A Contraction, an Expansion 113
Once the Dream Breaks 115
Once the Saga of Love 117
The Post-Love World 119
What It Means for Life 121
Between Soil and Sun 123
What is the Use? 125
Where the Mind Subsides 127
Between Earth and Heaven 129
You Must Drink the Medicine 131
A Better Bargain 133
This is My Yearning 135
Notes 136


From

Neetirangula Chitram (2014)

Since the launch of my first poetry collection, *Nirvikalpa Sangitam* (Music Without Shadows), in Rajahmundry in 1986, poetry has remained my primary internal vocation. While outwardly I navigated a thirty-five-year career in government administration handling tribal development in the State of Andhra Pradesh, internally I maintained a continuous dialogue with my surroundings, translating lived experience into an ongoing internal monologue.

In my first three collections—*Nirvikalpa Sangitam* (1986), *Ontari Chela Madhya Okkatte Mana Amma* (1995), and *Punaryanam* (2004)—this monologue was fierce, eloquent, and frequently wrestled with the darker contradictions of life. A profound stylistic shift occurred with my fourth collection, *Kokila Pravesinche Kalam* (2009), where I arrived at a clear, lyrical voice unburdened by extraneous noise and pretensions. The subsequent years offered the quiet and leisure required to refine this craft, culminating in a vast harvest of poems published in *Neetirangula Chitram* (2014) alongside an in-depth critical dialogue with Dr. Korrapati Aditya.

Throughout this arduous path, I found immense guidance in the poetics of European masters, especially—learning from Rilke how to uncover the spiritual latent in the 'thingness' of the phenomenal world, and from Tranströmer the alchemy of turning everyday elements into the gold of metaphor. In developing my form of the prose poem, I sought a rigorous economy of line while fashioning a 21st-century model of *Janu*



Tenugu informed by the sweet, direct idioms of classical masters like Potana, Palkuriki Somana, and the Telugu *padakartas*.

The fundamental truth I sought to articulate draws upon both the secularized sacred figures of Kabir and Mirabai and the quotidian epiphanies (*melakuva*) of everyday existence. Moving from the noisy marketplace of worldly commerce to an inward turn, these poems refuse to shout. They seek to anchor wakefulness around a quiet presence, much like Tagore. Here, the city is neither valorized nor demonized; it acts as a palimpsest where memory is rescripted upon the everyday to secure depth and meaning. The quotidian effortlessly becomes poetry—whether in the tireless drone of a night-long rain or a little bird perched upon the waterpipe. Time does not merely pass; it breaks with physical immediacy, anchored in the bitter-sweet sting of neem and the mythic weight of *halahala*.

These sixty-two poems map an entire life—from the tribal hills of Sarabhavaram to the administrative corridors of power, and finally to the quiet balcony in Hyderabad where the moon rises over apartment towers—not as a public diary, but as an encrypted script. Sculpted through an intense economy of line like Michelangelo chipping away everything that is not the true self, and resembling a watercolor painting where water and pigment converse on damp paper, they stand as the definitive testament to an entire lifetime spent moving between the drudgery of routine and the deep interior grace of the Muses. Through these verses, they continue deciphering, sign by sign, the hidden script of the soul. ●

బహుశా బుల్లేషాకే తెలుసు

జీవిస్తున్నానన్న నమ్మకం కోసం
ఒకప్పుడొక వీరుడిలా మాట్లాడేను
మీకూ కొంత నమ్మకమివ్వాలని
ప్రవక్తలాగా పరితపించాను.

వదులైన వస్త్రంలా భాష
కొన్నాళ్ళకు నన్ను కప్పేసింది
ఎంచుకున్న ప్రతి మాటలోనూ
ఊళపెడుతూ గాలి.

చొక్కాకన్నా పెద్దగా కనిపించాలంటే
నాకే నవ్వులాటగా ఉంది
చొక్కాకన్నా చిన్నగా కనిపించాలంటే
నా తలతీసేసినట్టుంది.

అద్దం ముందు నిలబడి
నా ముఖాన్ని చూసుకుంటే
ఒకసారి నేతలాగా, మరొకసారి
దూతలాగా కనిపిస్తోంది.

ఇట్లాంటి అవస్థనెలా దాటాలో
బహుశా బుల్లేషాకే తెలుసు
నేను మోషేని కాను, అలాగని
ఫారోనీ కాను అంటాడాయన.

Only Bulleh Shah[1] Knows

To believe that I was truly alive,
I once spoke like a hero.
To give you some faith as well,
I yearned like a prophet.

Like loose clothing, language
soon swallowed me whole.
Inside every word I chose,
the wind began to howl.

Trying to look larger than my shirt
strikes me as absurd.
Shrinking smaller than the shirt
feels like losing my head.

Standing before the mirror
and looking at my face,
I look like a leader one moment,
a messenger the next.

How to cross an impasse like this—
perhaps only Bulleh Shah knows.
"I am not Moses," he says,
"nor am I Pharaoh."

అచ్చం నా కవిత లానే

ఫాల్గుణమాసపు తొలిమామిడి పిందె,
కొమ్మను వేలాడుతున్న కాలం.
దానిలో భూగర్భరహస్యాలతోపాటు
ద్యులోకసంగీతంకూడా మిళితమైంది.

ఆశ్చర్యం, మామిడిచెట్టుకి మళ్లీ
మామిడిపిందె, అచ్చం నా కవితలానే–
అదే రంగు, అదే ఒంపు, అదే వగరు
ఆ తొడిమ చుట్టూ మళ్లీ అదే జీడిచార.

Just Like My Poem

The first green mango of spring,
time itself hanging from the bough.
Inside it, underworld secrets
and the music of the heavens.

A marvel: upon the tree, a mango
mirroring my poem—the exact hue,
contour, and bite, circling the stem
with that familiar dark ring of sap.

తల్లకిందులైన పద్యం

ఖాయా సబ్ పట్టణ్ కా లోగ్..
కబీర్

పద్యాన్ని నిలువుగా పతాకలాగా నిలబెట్టాలని.
ఉబలాటపడ్డ రోజులుండేవి, భుజానికెత్తుకుని
ఊరేగినప్పుడంతా, చిత్రం, పల్లకిలో పద్యానికి
బదులు తల్లకిందులుగా నా ఊహలు ఊరేగేవి.

ప్రథమసంస్పందన ఎదలో పలకరిస్తూనే
బయట శ్రోతకోసం వెతుక్కునేవాణ్ణి, నా కవిత
కోసం ఎవరు క్షణకాలం ఆగినా వాళ్ళకోసం
జీవితకాలం నా కవిత్వం పక్కనపెట్టేసేవాణ్ణి.

ఏళ్ళమీదట గ్రహించాను, మనుషులు నన్ను
తినేసారని, వాళ్ళ మోదాలు, ఆమోదాలు, అలకలు,
పట్టింపులు, ఒకళ్లనొకళ్ళుచుట్టుకుని అల్లుకున్న
సమస్తప్రపంచం నన్ను కరకరానమిలేసిందని.

దిక్కుతోచనివేళ కబీర్ నాకిట్లా చెప్తున్నాడు:
'సాధూ, నగరం నిన్ను తినడం కాదు, నువ్వే
నగరాన్ని తినెయ్యి, నిన్ననువ్వు కాపాడుకోడానికి
మరో దారిలేదు, పద్యాన్ని తల్లకిందులు చెయ్యి'

The Poem Turned Upside Down

Khâyâ sab pattan kâ log...
— Kabir[2]

There were days I longed to hoist
the poem high, parading it like
a banner on my shoulder, while
inside the palanquin, my thoughts

rode upside down. The moment
a spark grazed my heart, I scanned
the crowd for ears. Let anyone
pause, and I dropped my life's work

to feed them. Years later, I knew:
the city had eaten me. Compliments,
slights, the petty feuds—the world
had chewed me with a dry crunch.

In that quiet ruin, Kabir stepped through:
"Sadhu, do not let the town consume you;
swallow the town. To save your skin,
turn the poem upside down."

ప్రతి ఉదయం ఒక వేదవాక్యం

ఫాల్గుణమాసపు ప్రత్యూషాల్లో పూర్వకవుల మహిమోపేత
వాక్యాలు– ఇక్కడ నిలబడ్డాను, వేపపూత ఉగ్గుపోసిన
అమ్మను తలుచుకుంటూ, నా కోసమెన్నోసార్లు
ఎదురు చూస్తూ నిలబడ్డ నాన్నను తలచుకుంటూ.

తెల్లవారేవేళ పక్షులరెక్కల్లో స్ఫురించే మెలకువలాగా,
శంఖంలాగా ఒక మాట ఒడ్డుకి కొట్టుకొస్తోంది.
ఇంధనం అగ్నిగా మారినట్టు, ప్రతిరోజూ
ఒక పద్యంగా మారాలని ప్రార్థిస్తున్నాను.

ఆధునికగ్రీకుకవికి ఎవరిని చూసినా ఒడెస్యూసే
కనబడ్డట్టు, అతడు ఏ సముద్రం ముందు ఎప్పుడు
నిలబడ్డా మళ్లీ మళ్లీ ఒక హోమర్ మేల్కొంటున్నట్టు
ప్రతి ఉదయం నాకొక వేదవాక్యంగా స్ఫురిస్తుంది.

ఏ సుదూరనౌకలోంచో ఎవరో గులాబిరంగు వస్త్రం
నా వైపు ఊపుతున్నట్టు, నేను నిలబడ్డచోటునుంచి
అంతరిక్ష మార్గాలమ్మట ద్యులోకంలోని నా ఇంటికి
గృహోన్ముఖయాత్రను గుర్తుచేస్తున్నట్టుంటుంది.

Every Dawn Is a Vedic Verse

As Phalguna[3] breaks, ancient lines
shine with grace. I recall my mother's
spoon of neem blossom, and my father
waiting so often for my return.

Between them and the seers, dawn
gathers into song. Like the waking tremor
in bird wings at first light, a word
washes ashore, smooth as a conch.

As the modern Greek meets Odysseus
each day—Homer breathing in him
before every sea—so too, with each dawn,
a Vedic verse stirs alive in me.

Like a rose-pink cloth waved from a ship
far off, reminding me from the soil I tread
of the celestial paths through space
and the homeward house in the skies.

కవులేం చేస్తారు

కవులేం చేస్తారు? పండగ అయిన మర్నాడు వీథులూడ్చేవాళ్ళలా
నిశ్శబ్దంగా భాషని శుభ్రపరుచుకుంటూ పోతారు, ఎండిరాలిపోయిన
పదాల్ని, సారం తొలగిపోయిన సంకేతాల్ని రోడ్లమీంచి తుడిచేసాక
చెట్లనీడలు మరింత విశాలంగా, మరింత తేటగా పరుచుకుంటాయి.

కవులేం చేస్తారు? అతిథులింకా నిద్రలేవకముందే, పొద్దుటిపూట
పనివాళ్ళలాతలుపులొక్కొక్కటే బార్లా తెరుచుకుంటూ పోతారు.
కిటికీ రెక్కలు తెరిచి పరదాలు దులిపినప్పుడు తోటలో స్ప్రింక్లర్లు
తిప్పినట్టు సూర్యకాంతి ఫౌంటెనులాగా గదులంతటా చిమ్ముతుంది.

కవులేం చేస్తారు, పొద్దున్నే సూపర్ బజారులో తాజా కూరగాయల
కార్టన్లు దింపే కుర్రవాళ్ళలాగా ఊరికినే హమ్మింగ్ చేస్తుంటారు.
అప్పుడే తుడిచిన గచ్చు తళతళ. నవనవలాడే ప్లాస్టిక్ బుట్టల
పలచని నీడల్లో కొత్తగా ఒక రోజు మెత్తగా కళ్ళు తెరుస్తుంది.

What Do Poets Do?

What do poets do? Like street-sweepers
after a festival, they quietly clear the language—
brushing away withered words and sapless tunes
so the shade of trees can spread wider, softer.

What do poets do? Before the house wakes,
like morning maids they fling open every door,
shaking out curtains, throwing shutters apart,
until sunlight spills across rooms like sprinklers.

What do poets do? Like boys unloading fresh greens
at the supermarket at dawn, humming to themselves,
on wet, gleaming floors, beneath the gloss of baskets,
they set a new day to opening its eyes.

కాపాడుకోవలసిన పద్యం

నిన్ననేనొక తమిళ పద్యం చదివాను
పద్ధెనిమిదివందలఏళ్ళకిందటి కవిత,
దాన్ని నిప్పు కాల్చలేకపోయింది, నీరు
తడపలేకపోయింది.

దేవాలయాలమీద దండయాత్రలప్పుడు
మూలవిరాట్టుని చెరువుల్లో దాచుకున్నట్టు
తాళపత్రాలకు చెదపట్టినప్పుడు పండితులు
దాన్ని గుండెల్లో పదిలపర్చుకున్నారు.

మధురైనుంచి చెన్నై దాకా యుగాలుగా
మనుషులు రోజువారీజీవితంలో
మామూలుగా మాట్లాడుకున్న మాటలెన్నో
మరపించలేకపోయాయి దాన్ని.

అజేయమైన ఆ పద్యం నాకిట్లా చెప్పింది:
'నీలో కూడా ఒక పద్యముంది, కాపాడు
దాన్ని, కన్నీటినుంచి,కీటకాలనుంచి,
కరడుగట్టిన ప్రసంగాలనుంచి'.

A Poem to Safeguard

The other day, I read an ancient Tamil verse
composed eighteen hundred years ago.
Fire had failed to burn it to ashes;
water could never drown its voice.

As priests hid the stone god in temple tanks
when hostile armies raided holy ground,
so scholars sheltered this verse in their hearts
the day termites fell upon the palm leaves.

Across centuries, from Madurai to Chennai[4],
the endless banter of daily routine,
the million casual words men spoke,
could not fade its light or wash it away.

That invincible poem looked at me and said:
"A poem breathes inside you too—safeguard it.
Shield it from your tears, from gnawing worms,
and from the blight of bloodless banter."

రోజూ పొద్దున్నే

రోజూ పొద్దున్నే నన్నొక
పిట్ట నిద్రలేపుతుంది
నీళ్ళగొట్టంమీద వాలి
నోరారా అరుస్తుంది.

తెల్లవారుతూనే ఒక
దీపం వెలిగిస్తుంది
తానే సూర్యుడికి
తోవచూపిస్తుంది.

ఇంతాచేసి పిడికెడు
దేహం, ఏదికంఠమో,
ఏది హృదయమో
వేరుచేసి చూపలేం.

అరుస్తున్నప్పుడల్లా
ఒకటే ఊగిపోతుంది
గుండెని గొంతులోంచి
గాల్లోకి ఊదేస్తుంది.

నేనూ అనుకుంటానట్లా
పాడాలని, నిలువెల్లా
కంపిస్తేనే నాలోంచి
మాటలు పుట్టాలని.

Every Morning

Every morning at first light,
a little bird wakes me from sleep.
Perched upon the water pipe,
it calls out with its whole throat.

The moment dawn begins to break,
it kindles a small lamp of sound,
and stepping out before the sun,
shows him the path across the sky.

All of it just a handful of flesh—
yet none can part the throat
from where the beating heart begins,
or tell the two apart.

With every note it cries aloud,
its tiny body sways and shakes,
blowing its heart out through its throat
into the open air.

I wish that I could sing like that,
praying that words might only rise
when trembling to the core,
shaken from head to foot.

చంద్రుడింకా ఆకాశంలో

చంద్రుడింకా ఆకాశంలో సగం యాత్ర పూర్తిచేయనేలేదు,
అన్ని వైపులనుంచీతలుపులొక్కొక్కటే బార్లా తెరవడం
మొదలుపెట్టింది కోకిల, ప్రతిగుబురునుంచీ, గూడునుంచీ
గొంతుకలిపాయి పిట్టలు, ఇప్పుడు ప్రభాతమొక సంకీర్తన.

నగరమింకా నిద్రలో, స్వప్నలోకపుచివరి అంచులదగ్గరే
ఆగిపోయింది, కోకిల కంఠంలో అందరికన్నా ముందు
మేల్కొన్న వాళ్ళ అలజడి, ఆమె పిలుపులో కంపిస్తున్న
కెంజాయకు తూర్పుదిక్కున గులాబిరంగు ప్రతిధ్వని.

చిన్నప్పుడు మా ఇంట్లో వీథరుగుమీద పడుకున్నప్పుడు,
ఇంకా తెల్లవారకుండానే, మా నాన్న ఇట్లానే నిద్రలేపేసేవాడు.
ఇంటిముందు పందిరిమీంచి రాధామనోహరాల తీపిగాలి
మా చుట్టూ దుప్పటికప్పి ఒకపట్టాన లేవనిచ్చేదికాదు.

నాన్నా, జీవితమంతా నన్ను పొద్దున్నే నిద్రలేపుతూనే
గడిపావు, ఇప్పుడు కూడా ఇంతపొద్దున్నే ఏ లోకంనుంచి
ఎందుకింత తొందరగా వచ్చేసావు, ఎప్పుడు తెల్లవారుతుందా
అని కనిపెట్టుకుని ఎందుకిట్లా నా దుప్పటిలాగేస్తున్నావు?

While the Moon Is Still High

The moon had not yet walked half its path
when the koel flung open the doors of sound.
From every bough, birds joined the chorus,
and dawn turned instantly into a chant.

The city slept on, lingering at the edge of dreams,
while the koel's cry stirred the first-awake—
a trembling glow in her call that found its answer
in a rose-pink light colouring the east.

As a boy, sleeping out on our outer porch
long before daybreak, father would wake me thus.
From the trellis above, sweet Madhumalati [5]creepers
wrapped us like a quilt, holding our sleep.

Father, all your life you woke me before dawn;
from what distant world have you hurried today?
Watching in the dark for the first grey light,
why do you pull away my blanket once again?

ఆమెకి తెలిసిందేదో మాకు తెలియలేదు

వానపాములు ఆకాశంలోంచి పడతాయనుకునేది మా అమ్మ.
పదమూడు కాన్పులామెకి, ఎనిమిదిమంది పిల్లల్ని పెంచింది,
డెభ్భయ్యేళ్ళు బ్రతికింది, మెలకువగా ఉన్నంతసేపు నలుగురి
కోసం ఏదో ఒక పని చేసేది, తీరిక చిక్కితే విస్తరాకులు కుట్టేది.

ప్రపంచం గుండ్రంగా ఉందో, బల్లపరుపుగా ఉందో పట్టించుకునే
సమయం లేకపోయిందామెకి. బ్రతికినంతకాలం ఎవరికీ ఒక
ఉత్తరం రాయవలసిన పనిపడలేదామెకి. ఒంటరిగా ప్రయాణం
చేయవలసిన అవసరం లేకపోయింది, ఎవరినీ దూషించలేదు.

ఏ ఒక్క బిడ్డనీ ఎప్పుడూ దండించి ఎరగదు, తన పిల్లల్లో
ఒక్కరుకూడా ఎంతదాకాచదివారో తెలియనే తెలియదామెకి.
ఆమెకి తెలిసిందేదో మాకు తెలియనేలేదు, జీవించక
తప్పని ఈ ఒక్క జీవితాన్నీ నిశ్శేషంగా జీవించడమెట్లానో.

What She Knew, We Never Learned

My mother believed earthworms fell straight from the sky.
Thirteen times she bore, eight children she raised;
she lived to seventy, toiling all her waking hours,
and when a moment spared her, she sat stitching leaf-plates.

She had no time to wonder if the world was round or flat.
In all her days, she never wrote a single letter,
made no journey alone, and uttered not a single word
of malice against anyone.

She didn't once raise a hand to punish a child,
nor ever knew how far each child had studied.
Yet what she knew, none of us ever could learnt:
how to live this one life, quietly and whole.

ఆంటోనియో మచాడో

"...and yet my poems spring from a quiet fountain."

— Antonio Machado

ఆంటోనియో, అకస్మాత్తుగా పరిచయమయ్యావు నాకు, ఐనా
నీకు పరిచయమే, నా విశాలబాల్యప్రపంచపు వేసవిరాత్రుల
వెన్నెలవాన, ఆ సోమరి అపరాహ్ణాలు, వసంతవనాల శ్యామ
నికుంజాల్లో సంధ్యవేళ పొడుగ్గా పెరిగే ఊదారంగునీడలు.

ఎన్నో దారుల్లో తొంగిచూసావు, తిరిగావు, ఐనా, పెరట్లో
నిండుగా పండిన నిమ్మచెట్టునీడనే ఒక పాతభ్రాంతిదగ్గర
ఆగిపోయావు, మిన్ను విరిగి మీదపడ్డా ప్రాచీనవిశ్వాసులు
దేవుణ్ణి వదలనట్టు నీ స్మృతులకు నువ్వంకితమైపోయావు

విందురోజుకూడా తొందరపడలేని బీదజనం మధ్య
పుట్టిపెరిగావు, పసితనపు స్వప్నాలనుంచి వృద్ధప్రపంచపు
యుద్ధాలదాకా సుదీర్ఘప్రయాణం చేసావు.హృదయశల్యాన్ని
ఊడబెరకబోతే హృదయమే ఊడిపోయిన అనుభవం నీది.

ఎర్రటిద్రాక్షపాదులమీంచివెలుతురులోకి చేతులుచాపే
లేతబంగారునులితీగలు, నీలి దిగంతంమీద కొండలవెండి
నురగ, రాగిరంగు చెట్లు, బూడిదరంగుకొమ్మలు– నువ్వు నీ
లోకాన్ని చిత్రించిన రంగులతో నా లోకాన్ని గుర్తుపడుతున్నాను.

Antonio Machado

"...and yet my poems spring from a quiet fountain."

— Antonio Machado[6]

Antonio, you entered my life unawares, and yet
you already know the vast realm of my childhood:
summer nights drenched in moonlight rain, idle afternoons,
purple shadows lengthening through spring groves at dusk.

You peered down many roads, wandered far, and yet
lingered beside the lemon tree in the patio, an old mirage;
even if the sky should fall, as ancient believers cling to God,
you gave yourself over entirely to your memories.

Born among poor folk unhurried even on feast days,
you walked from childhood dreams to an aging world's wars.
Trying to tear out the thorn lodged deep in your chest,
you knew the grief of having torn away the heart itself.

Tender gold tendrils reaching from red vines toward light,
silver hills on blue horizons, copper trees, ashen boughs—
with the very colors you used to paint your solitary earth,
I look out and recognize my own world today.

సామల సదాశివ

హేమంతానికి చెక్కుచెదరని గులాబితోట...
సాదీ షిరాజి

ఆయన గులాబీలబుట్టతో మనమధ్యసంచరించాడు.
ఎన్నిసంధ్యలు, ఎన్నిరాత్రులు, ఎన్ని తొలిమంచువేళలు
ఎక్కడెక్కడ ఏ మహామోహనసంగీతమయలోకాల్లో ఏ
పరిమళాలు చవిచూసాడో, ఆ పూలన్నీ ఏరుకొచ్చాడు.

ఆ తోటలో ఎన్ని వసంతాలో గడిపాడో, మనకు
తెలిసినప్పటినుంచీ ద్వారందగ్గరే నిలబడివున్నాడు.
దర్వేషులాగా, దారినపోతున్నవాళ్లందరినీ ఎలుగెత్తి
పిలుస్తూనేవున్నాడు, బుల్బులిపిట్టకు తోడుగా.

పూర్వకాలపు మొఘల్ చక్రవర్తుల ఎదట పారశీకపూల
కంబళిపైన కన్నులరమోడ్చిన అరుదైనరత్నపరీక్షకుడు.
ఇన్నాళ్లూ మన మధ్యనే తీరిగ్గా కూచుని కొన్ని రదీఫులూ
కొన్ని ఖాపియాలూ సరిచూస్తూ బ్రతుకంతాగడిపేసాడు.

నిజమైన సాధువు, లోకప్రేమి, తనొక్కడే ఆస్వాదించ
లేదు, రుచి చూసిందెల్లా మనతో పంచుకున్నాడు.
తుపానులకు చెదరని, హేమంతాలకు వాడని
గులాబితోట మనకు కానుకచేసివెళ్లిపోయాడు.

Samala Sadasiva[7]

"A rose garden untouched by winter."

— Saadi of Shiraz

He walked among us carrying a basket of roses;
through countless twilights, nights, and early frost,
in what wondrous worlds of music he tasted perfumes,
gathering all those scattered blooms into his arms.

How many springs he spent in that garden we never knew;
yet ever since we met him, he stood right at the gate
like a dervish, calling out aloud to passersby,
raising his voice beside the song of the nightingale.

Before Mughal emperors of old, seated on Persian rugs,
he would have been a rare gem-tester with half-closed eyes;
yet he spent his life sitting quietly in our midst,
polishing a few *radifs*, balancing a few *qafiyas*[8].

A true saint, a lover of this world, who tasted nothing alone,
he shared every subtle flavor he came to savor;
and leaving, gifted us a garden of perpetual roses
undisturbed by tempests, unfaded by the winter frost.

చినువా అచెబె

> *"...all readers meet their brothers, sisters, parents and friends and themselves along Nigerian roads."*
>
> — Maya Angelou

మా ఊరుదాటి కాకరపాడువెళ్ళేదారి, జాగరాలమ్మగుడిదాటి
మద్దిచెట్ల, బాడిసచెట్ల, జీడిచెట్ల అడవిలో మధ్యాహ్నవేళల్లో
గాంధారిపాప తిరుగుతుందనేవారు, ఎన్నేళ్ళ ముసలిదో,
కొండరెడ్లమంత్రగత్తె, ఆమె నడుముకింద తోకవుందనేవారు.

నా పసితనానికే అడవిరాజులు కొండదిగడం మానేసారు
మొదటిసారి రేడియో వినగానే మూగబోయిన అడవులు.
ఎక్కడెక్కడి పల్లపుజనాలూ సంతల్లో పోటెత్తగానే, పుంతలోనే
పక్కకు మళ్ళిపోయిన పాటలు, రంగులు, పండగలు.

అతడు నైజీరియాలో ఇబొతెగల కథలు చెప్పాడన్నారు, ఆ
నోటికథలు, సామెతలు, అపురూపమైన పోలికలు, హృదయ
విదారక మానవేతిహాసం, అది మా కథ, మా ఊరి కథ,
మా కళ్ళ ముందే మరణించిన మా పూర్వదేవతల కథ.

Chinua Achebe[9]

"...all readers meet their brothers, sisters, parents and friends and themselves along Nigerian roads."

— Maya Angelou

Beyond our village, down the road to Kakarapadu[10],
past Jagaralamma's shrine, amid maddi, badisa[11], and cashew,
they said Gandhari Papa roamed the heat of noon—
an ageless Konda Reddi [12]sorceress with a tail.

By my childhood, forest deities stopped coming down;
at the first radio's sound, the woods fell dumb.
As plainsfolk flooded the weekly shandies,
our songs, colors, and ancient feasts turned aside.

They say he told the tales of the Igbo in Nigeria—
their spoken lore, their proverbs, their wondrous metaphors,
that heart-wrenching epic of humankind. It is our own story:
the tale of our village, of our dying gods.

షంషాద్ నీ పాట

షంషాద్, నీ పాట వెంటతెచ్చేవి ఏటి ఒడ్డున నా పల్లె,
ఒక ఏప్రిల్ వేకువలో ఏదో స్టేషనులో రైలాగినప్పుడు
కురిసిన వసంతవాన, తడిసినకానుగపూల ఊదాగాలి,
ఆడుకునే పిల్లలు అలవోకగా పేనే రంగులదారపు వల.

నది ఒడ్డున పట్టణంలో నిన్ను మొదటిసారి విన్న
క్షణాలు, రావిచెట్ల గలగల కింద పడవల గుసగుస.
నువ్వేమో ఒక్కర్తివీ ఏ తోటల్లోనో తిరుగుతుండేదానివి,
నీ స్వరం చుట్టూ కొంత అలజడి, కొంత పుప్పొడి.

మళ్ళా రంగుల ఋతువు, మళ్ళా అల్లరి మాసం,
ముంచెత్తిన పూలవాన, పసుపురంగు ప్రవాహం,
ఆకుపచ్చని అలలమీద తెప్పవేసుకు తేలిపోతూ ఈ
నగరాన్ని కూడా నదీ కినార గ్రామంగా మార్చేసావు.

Shamshad, Your Song

Shamshad, your song brings back my village by the stream—
spring rain falling as the train halted at an April dawn,
the purple breeze of rain-soaked kanuga[13] blossoms,
and children weaving casual nets of colored thread at play.

Those moments I first heard you in a town beside the river,
boats murmuring beneath the rustle of peepal trees;
you wandered alone through a faraway orchard,
your voice adrift in a swirl of restlessness, a haze of pollen.

Once again the season of colors, the unruly month,
a downpour of blossoms, a yellow-surging stream;
floating on a small raft across these green waves,
you turned even this city into a quiet riverside village.

చలం, సౌరిస్

..కాని ఈ great men అందరికన్నా నీది చాలా rapid progress

చలానికి రాసిన ఉత్తరంలో సౌరిస్

సత్యంతో ప్రయోగాలు చెయ్యడమంటే పిల్లలతో ప్రయోగాలు చెయ్యడం,
అబ్రహాము ఇస్సాకును బలిచ్చినట్టు నీ పెద్ద
కొడుకునో, పెద్దకూతురునో యజ్ఞపశువునుచెయ్యడం, అదేం
పిల్లలో, 'ఇదేమిటిదినాన్నా' అని కూడా అనరువాళ్ళు.

హరిలాల్ గాంధి, పెళ్ళైన కొత్తరోజుల మధురోహలమధ్యనే
నాన్న కోసం మళ్ళా మళ్ళా సత్యాగ్రహం చేస్తాడు, మళ్ళా
మళ్ళా జైలుకు వెళ్తాడు, కోర్టువారితో ఆ తండ్రి, స్వయంగా
లాయరు, 'కనికరించకండి, వీలైనంత శిక్ష వెయ్యండ'ంటాడు.

అక్కడ చలం, విజయవాడ రోడ్డు మీద అగ్ని రగిలించి
ముందు తాను దూకి కూతుర్ని కూడా దూకమంటుంటే,
లేప్రాయపు ఆ చిన్నారి, పసికూన, మిలమిల్లాడే కళ్ళతో
'తెలుసా నాన్నా నువ్వు గాంధీకన్నా గొప్పవాడి'వంటుంది.

Chalam and Souris[14]

> *"...but your progress is far more rapid than all these great men."*
>
> — Souris, in a letter to Chalam

To experiment with truth is to experiment with your children,
as Abraham offered Isaac, turning your eldest son or daughter
into a sacrificial lamb; and what children they were—
not once looking up to ask, *"Father, what is this?"*

Harilal Gandhi[15], amid the tender dreams of his early marriage,
held satyagraha again and again for his father's sake,
jailed repeatedly; while that father, a lawyer himself,
urged the court: *"Show no mercy; give him the harshest term."*

And there was Chalam, kindling a fire on a Vijayawada road,
leaping in first, then calling on his daughter to follow;
that tender child, an innocent fledgling with glistening eyes,
whispers: *"You know, Nana, you are far greater than Gandhi."*

చిత్రకారుడు టాగోర్

> *"...which gives him the freedom to be useless and irresponsible."*
>
> — Rabindranath Tagore

ఏమైతేనేం, అతడు చివరికి చిత్రకారుడు
కాగలిగాడు, ప్రవహించినంతకాలం అతడి
వాక్యాల్లోంచి కవితప్రవహించాక ఒకరోజు
కొట్టివేతలమధ్య కొత్తరూపాలు కనిపించాయి.

ప్రపంచం యుద్ధాల్లో కూరుకుపోయినప్పుడు
అతడు రంగుల్తో ఆడుకోవడం మొదలుపెట్టాడు
దేశమింకా స్వతంత్రంకోసం పోరాడుతోంది,
అతడప్పటికే పూర్తిగా విముక్తుడైపోయాడు.

వృద్ధాప్యం తలుపుతట్టేవేళకి తీరిక లేనంత
శైశవసంబరం. జీవించినంతకాలం ప్రజల
కోసం జీవించాక, శబ్దాల్లోంచి సుశబ్దాన్ని
ఏరవలసిన బాధ్యత నుంచి బయటపడ్డాడు.

Tagore, the Painter

> *"...which gives him the freedom to be useless and irresponsible."*
>
> — Rabindranath Tagore

At last he became a painter.
After poetry flowed for a lifetime,
amidst cancelled words and crossed-out drafts,
one day, strange new shapes began to breathe.

While the world sank in wars,
he sat quietly, playing with colors.
While the nation fought for freedom,
he had already slipped away, utterly free.

As old age knocked, he was deep
in the fierce celebration of childhood.
After a lifetime spent for the people,
finally freed from the burden of finding
the right word.

త్రిపుర

ఆయన వెళ్ళిపోయాడు, అదేమంత పెద్దవిషయం కాదు
పుట్టినవాళ్లందరూ వెళ్ళిపోయినట్టే అతడూ వెళ్ళిపోయాడు
ఉన్నప్పుడు కూడా తనకి గుర్తే, ఈ ఇరుకు ప్రపంచం
నుంచి తను తప్పుకోగానే మరొకరికి జాగా మిగుల్తుందని.

ఇక్కడున్నంతసేపూ గంభీరమైనదేదో చూస్తూనేవున్నాడు
మొదట్లో అర్థం చేసుకోవాలనుకున్నాడు, ఎందుకనో, ఆ
ప్రయత్నం విరమించుకున్నాడు, ఇంతకీ మనమతడి
వెంటబడింది, ప్రేమించింది ఆ గంభీరసందర్శనానికేనా?

ఆయన లేడంటే నాకనిపించిందిదే, మీరిద్దరూ మళ్ళా
కలుసుకోలేరు, డైనింగుటేబిలు దగ్గరో, కిటికీ పక్కనో
ఎదురెదురుగా కూచోలేరు, ఊరికే బీచివెంబడి నడుస్తూ
అర్థం పర్థం లేకుండా మాటాడుకోలేరు, నవ్వుకోలేరు.

Tripura[16]

He has gone, and that is no great wonder;
like everyone born, he too simply slipped away.
Even while here, he knew that once he stepped aside
from this cramped world, room would clear for another.

While here, he kept staring at something grave;
at first he sought to fathom it, then quietly let it go.
After all, was it for that solemn gaze
that we followed him, that we held him so dear?

When he was gone, this was all I felt:
the two of you will never meet again;
never sit face-to-face by window or a dining table
nor wander the beach, laughing over nothing.

బితొవెన్

బెర్లిన్ ఫిల్ హార్మొనిక్ బృందం క్లాడియో అబ్బాడో నిర్వహించిన బితొవెన్ సింఫని-3 విన్నప్పుడు.

సముదతీరగ్రామాలమధ్య ప్రయాణిస్తున్నప్పుడు
ఆకాశంలో కనవచ్చే శుభ్రనీలిమలాగా నిదానంగా
మొదలవుతుంది కాలం. ఇంతలోనే ఏ ప్రాచీన
అరణ్యాల్లోనో వన్యమృగాల్ని వేటాడే హోరు.

ఏ చారిత్రిక యుగసంధ్యలోనో అతడొక ఉద్రిక్తతను
అనుభవించాడు. దాన్నిప్పుడు పునరన్వేషిస్తూ
వెయ్యి వయొలిన్లు, సెల్లో, ఓబోలు, బసూన్లు
బాకాలు, తాళాలు, బూరాలు, వేణువులు.

ఒక యోగిలాగా అతడే నిశ్శబ్దాన్ని ధ్యానించాడో
ఇప్పుడు దానికోసం మళ్ళా బిగించిన తంత్రులు,
ఉగ్గబట్టిన ఊపిరి, ఒక గడ్డిపోచలాగా నీ ప్రాణం
తేలిపోయి గాల్లో ఎగుర్తున్న సుకోమలవిముక్తి.

Beethoven

Listening to Beethoven's Symphony No. 3, performed by the Berlin Philharmonic conducted by Claudio Abbado[17].

Time opens slowly, like the clean azure sky
glimpsed while journeying through coastal villages;
then all at once, the roar of a wild beast hunt
echoing through the heart of primeval woods.

At some twilight of history, he felt a sudden tension;
now seeking it anew surge a thousand violins,
cellos, oboes, bassoons, the ring of cymbals,
horns, trumpets, and flutes rising in unison.

The silence he contemplated like a solitary yogi
is sought once more through tightened strings,
a held breath, till your life floats light as straw—
drifting on the air in tender, exquisite release.

ఇస్మాయిల్

ఆయన కొన్నాళ్ళు మనమధ్య జీవించాడు, అధిక
భాగం మౌనంగానే గడిపాడు, అప్పుడప్పుడూ ఏదో
మనతో పంచుకోవాలనుకునేవాడేమో, మాట్లాడటానికి
గొంతు సవరించుకోగానే గుండె చేతుల్లోకి ఊడిపడేది

డ్రాయింగ్ రూము చుట్టూ సముద్రం లాగా
నిశ్శబ్దం. అప్పుడాయన యుద్ధం గురించో,
మృత్యువు గురించో, యూరోపియన్ తత్వశాస్త్రం
గురించో మాట్లాడతాడని మనకొక ఉత్కంఠ.

ఇంతకీ ఆయనేమి మాట్లాడేడు? మనకేమి గుర్తుంది?
కోతలుకోసి కుప్పనూర్చినపంట పొలాల మీద పిచికలు,
సమృద్ధినిండిన వాటి కూజితాలు, వాకలపూడి
బీచిలో ఇప్పటికీ పూర్తికాని ఒక నత్తప్రణయయాత్ర.

Ismail[18]

He lived amongst us for a while,
spending most of it in quiet;
now and then he wished to share a thought,
but clearing his throat, his heart slipped into his hands.

Silence spread across the drawing room like an ocean;
we waited in suspense for him to speak
of modern war, of death, or European thought—
hanging on the edge of a profound word.

Yet what did he speak of? What do we remember?
Sparrows gathered over harvested fields,
and on Vakalapudi[19] beach,
the unfinished love journey of a solitary snail.

ఒక పసుపురంగుకల

రాత్రి ఏ జామునో మెలకువవచ్చి చూస్తే
కిటికీ హద్దుగా, ఇటు, నేను,
నా ప్రపంచం, వస్త్రాలు, వస్తువులు.
అటు, ఆకాశంలో ఒక పసుపురంగు కల.

ఇటు, పరిచయాలు, స్నేహాలు
శత్రుత్వాలు, సగం మిగిలిన పనులు.
అటు, విస్తారనీలగగనం, కొన్ని మబ్బులు
అనాది, అనంత సౌందర్యసందర్భం.

పక్కమీద లేచి కూచున్నాను, ఒకింత
ఆలోచనలో పడ్డాను,
ఈ రెండుప్రపంచాలనెట్లా కలపగలను.
అసలు నిజంగా కలపగలనా?

కొమ్మలమధ్య, ఆకుల గుబుర్లమధ్య
ఊగుతున్న బంగారులాంతరు.
నిస్సహాయంగా, పదేపదే దాన్నే,
తదేకంగా చూస్తూ గడిపాను.

తెల్లవారేలోపల ఆ దీపం చేతబూని
నాలో ఒకరు పయనమైపోయారు,
మరొకరు, తెల్లవారేక, ఇక్కడే నిన్నటి
జీవితం మళ్లా మొదలుపెట్టారు.

A Yellow Dream

Waking in the quiet watch of the night,
I saw the window marking the divide:
this side, my world of clothes and things;
on that side, a yellow dream in the sky.

On this side, acquaintances, warm friendships,
rivalries, and tasks left half-undone.
On that side, vast blue sky, drifting clouds,
a primordial communion of beauty.

Sitting up on the edge of the bed,
I wondered quietly:
could I ever join these two worlds together?
Can I ever truly unite them?

Between boughs, deep in leafy thickets,
a golden lantern gently swayed.
Helpless, I spent the remaining night
gazing fixedly upon it.

Before dawn broke, taking that lantern in hand,
one of me set out on a distant journey;
while the other, come morning, stayed behind
to begin yesterday over again.

చిగురించడం మానలేదు

పార్కులో సాయం సంధ్యాకాంతిలో
చూసానా పూలగుత్తిని, గాజు గిన్నెలో కత్తిరించి
పెట్టిన కొరియాకవితలాగా ఉందది, దాన్నింకా
వీడని పూర్వచంద్రికల పేల వెలుతురు.

ఈ మొక్క, ఈ పువ్వు ఇక్కడుండవలసినవి
కావు, వీటి వెనక కొండలదొంతరలు, వెదురు
వనాలవసంతధూళి, ఆకాశాన్నొక దొన్నెచేసి
పాటలతో నింపే పక్షులెక్కడని వెతుక్కున్నాను.

బెంగతో నేనా పూలగుత్తికి చేరువగా జరిగినప్పుడు
అది బహుశా ఇలా అనుకుంటున్నది: 'ఇవాళ అతణ్ణి
చూసాను, పార్కులో నాటిన మొక్కలాగా ఉన్నాడు
పూతమర్చిపోయాడు, కాని చిగురించడం మానలేదు'.

Still Putting Forth Leaves

In the evening glow of the park,
I saw a bouquet of flowers;
it looked like a Korean poem set in glass,
still haunted by the pale light of past moons.

Neither this plant nor this flower belongs;
behind them should lie layered mountain ridges,
spring pollen drifting through bamboo woods,
and birds cupping the sky with song.

As I drew closer to the bouquet in sudden longing,
it seemed to whisper to itself:
"I saw him today, like a plant rooted in a park;
he forgot to bloom, yet never stopped sprouting."

ప్రాపంచిక పరాజయం ఒక సౌభాగ్యం

ఈ కథ అంతగా ప్రసిద్ధంకాదనుకుంటాను, ఒకప్పుడు
హాఫిజ్ ఇండియా రావాలనుకున్న సంగతి. పర్షియన్
అఖాతం దగ్గర ఓడకోసం నిల్చున్నప్పుడు అకస్మాత్తుగా
గాలివాన చెలరేగింది, సముద్రం తీవ్రంగాఘూర్ణిల్లింది.

కళ్ళల్లో పడుతున్న దుమ్ముకు చేతులడ్డుపెట్టుకుంటూ
ఆలోచనలో పడ్డాడతడు, మనిషికి నిజంగా కావలసిందేది?
సముద్రాలకవతల సన్మానాలకన్నా షిరాజ్ నగరపు దుమ్ము
మేలనుకున్నాడు, వెనక్కిపోయి గజల్ పాడుకున్నాడు.

ఎదురుచూస్తున్నాను నేనట్లాంటి తుపానుకోసం, దుమ్మురేగి
దారులన్నీ మూతపడేవేళలకోసం. ప్రలోభనీయసామగ్రిమీద
చీకటి పరదా పడితే తప్ప, ఒక వైఫల్యం ప్రపంచంనుంచి
పక్కకు నెడితేతప్ప నేను నా ఇంటికి పోననుకుంటాను.

ప్రాపంచిక పరాజయం ఒక సౌభాగ్యం, ఒకసారంటూ అది
ప్రాప్తించాక, అప్పుడు నీ చుట్టూ తొలివానచినుకుల
గ్రీష్మకాంతి తొణికిసలాడుతుంది, తేమగా తడిసినజాబిల్లితో
ఆషాడమేఘం ఆడుకుంటుంది, నెమలి పురివిప్పుతుంది.

Dust of Shiraz

I suspect this tale is scarcely known:
how Hafez[20] once set out for India;
waiting for a ship by the Persian Gulf,
a sudden tempest broke, the sea churning wild.

Shielding his eyes against the stinging dust,
he fell into thought: what does a man truly need?
Better the dust of Shiraz than honors across oceans;
he turned back home, and sang a ghazal.

I too await just such a tempest—
an hour when dust rises and every road is sealed.
Unless defeat casts me out,
I shall never turn home.

Worldly defeat is a blessing; once it arrives,
the sunshine of first rains shimmers around you,
monsoon clouds play with a glistening, damp moon,
and the peacock spreads its fan wide.

గోధూళివేళ

ఈ లోకానికొక అసాధారణసామర్థ్యముంది, ఇది
ఎవరినైనా సేవకులుగా మార్చేస్తుంది, సేవకుల్ని
స్వతంత్రులుగా మార్చే మహిమకోసం నా తపన,
ఆ తావుకోసమే నేనిన్నాళ్లుగా పోరాడుతున్నాను.

మనుషులు పురుషులుగా, పురుషులు ప్రభువులుగా
మారే సమాజం మధ్య, నీ తలపుందే, అది మనుషుల్ని
తల్లుల్ని చేస్తుంది, వాత్సల్యాశ్రువులు కురిపిస్తుంది,
వారు లోకాన్నొకబిడ్డగా అక్కునచేర్చుకునేలా చేస్తుంది.

నీ సామగ్రి కడుసులభం, సరళం, గోధూళివేళ
పేడకు తడిసినఎండుగడ్డి పరిమళం, పొద్దున్నే
కవ్వం చిలికేటప్పటి వెన్నవాసన: పాడిపంటలు
పొంగిపొర్లే ప్రతిదారిలోనూ నువ్వు గోచరిస్తావు.

నల్లనిమబ్బులు కమ్ముకునే శ్రావణ రాత్రులొక
మధురవ్యాకులతకు గురిచేస్తున్నాయి, పురుషుల్ని
గోపికలుగా మార్చేసే మోహనాకారా, మీ అమ్మ
నిన్ను కట్టిపడేసిందని గుర్తొస్తే నా కట్లు విడిపోతున్నాయి.

The Cow-Dust Hour

This world possesses an uncanny power
to turn anyone into a silent servant;
my longing is for the grace that sets servants free—
the very sanctuary I have battled all these years.

Where humans turn men, and men turn masters,
the thought of you turns them into mothers:
drawing down tender tears of maternal love,
clasping the world like a nursing child.

How humble is the world you require:
the scent of hay dampened by cowdung at dusk,
the smell of fresh butter churned at first light—
you appear on paths overflowing with milk.

Dark clouds on August nights wake sweet anguish;
enchanter, turning men into longing gopis[21],
the memory of your mother binding you fast with rope
snaps every tether that holds me bound.

అదే ఉన్మత్తత, అదే ప్రశాంతత

భాద్రపదమాసపు వెన్నెల. వీథిలో డ్రమ్ములమధ్య, డాన్సులమధ్య ఊరేగుతున్న దేవుడి రథం. మేడమీద నిల్చొని చూస్తున్నప్పుడు ఈ వీథిలో ఈ రాత్రి–మరెప్పటి వీథులో, మరెప్పటి రాత్రులో– ఎప్పటి ఆనవాళ్ళతోనో మరొకసారి ప్రభవిస్తున్న నవరాత్రి.

జీవితపు రంగులు తనని స్వస్థపరుస్తున్నవో, అస్వస్థపరుస్తున్నవో తెలియని వాన్ గో. దక్షిణఫ్రాన్సులో ఆసుపత్రిలో చేరినరోజులు– అక్కడొక ఒంటరిరాత్రి కిటికీలోంచి చూస్తే, ఆశ్చర్యం, ఆ ఫ్రెంచిగగనం మీద తన చిన్నప్పటి డచ్చిరాత్రులనక్షత్రాలు.

రాత్రిచూసిందాన్ని పొద్దున్నే చిత్రంగా మలిచాడు. అందులో ఫ్రాన్సులేదు, హాలండు లేదు. సాక్షాత్కరించిందొక జేగీయమాన మనోగగనం. నేను చూస్తున్న ప్రపంచంమీద నాకు గుర్తున్న ప్రపంచాన్ని ముద్రిస్తుంటే అదే ఉన్మత్తత, అదే ప్రశాంతత.

The Same Frenzy, the Same Calm

Bhadrapada[22] moonlight. Amid drums and dancing,
the chariot of the god parades down the street.
From the terrace, watching the street and night,
I see them born anew from forgotten nights.

Unsure if vivid colors healed or tormented him,
Van Gogh[23] entered the southern French asylum;
gazing from his window on a solitary night, he saw
the stars of his Dutch boyhood across the foreign sky.

By morning, he had turned his vision into paint:
neither France nor Holland—only a blazing inner sky.
As I imprint the world I remember onto the world I see,
there stirs the very same frenzy, the very same calm.

పూసిన పువ్వు చుట్టూ

పూసిన పువ్వు చుట్టూ పరిమళభరితదేశమేర్పడ్డట్టుగా
నా చుట్టూ నునువెచ్చని విద్యుదయస్కాంత క్షేత్రం.
యోగులదేహాల చుట్టూ లింగమయశరీరం ఏర్పడ్డట్టు
నా జీవపరాగకేంద్రంలోంచి సతతరసమయ కాంతిధార.

దేహం చాలా చిన్నది, అది ఒక గొట్టం. గాలిపటానికి
కట్టినదారంలాగా సన్నని ఆధారం. భ్రమర పరిభ్రమణం
నుంచి వినవచ్చే అనాహతనాదం లాగా మెలకువలో
నిద్రలో, సకలావస్థల్లో పొంగిపొర్లే సంగీతతరంగధుని.

అహర్నిశలు నన్ను నేను తరుక్కుని ఇంధనరాశిగా
కుప్పపోసుకుని నా జ్వాలామయలోకాన్ని రగిలిస్తుంటాను.
బయటి ప్రపంచం–గ్రహాలు, నక్షత్రాలు, చెట్లు, మనుషులు
బహుశా సూర్యుడు కూడా, నా చుట్టూ తిరుగుతుంటారు.

అయినా, జీవితం వృథాగా మండిపోతూనే ఉంటుంది.
ఎప్పుడో ఉన్నట్టుండి ఒక్క వాక్యం స్ఫురిస్తుంది. అప్పుడు
అగ్నిని ఘృతంతో మేల్కొల్పినట్టు, స్త్రీపుంసయోగోద్భవ
సంతోషంతో నా దేహం ఆకాశాన్ని వీర్యవంతం చేస్తుంది.

Around the Blossomed Flower

As fragrant space gathers around a blossomed flower,
a warm electromagnetic field forms around me.
Like the subtle body taking shape around a yogi,
a ceaseless flow of radiant life-sap wells from my core.

The body is tiny, a hollow reed—a slender tether
tied to a kite. Yet through waking, sleep, and every state,
surges a river of music, an unstruck sound
humming like a wandering black bee.

Day and night I carve myself, heaping the wood
to stoke the world of my own flames;
and the outer world—planets, stars, trees, mortals,
perhaps the sun itself—revolves around me.

Yet life continues to burn away in vain,
until out of nowhere, a voice sparks.
Then, like fire awakened by an oblation of ghee,
in the joy of sacred union, my body seeds the sky.

యుద్ధం గురించి

యుద్ధం గురించి మాట్లాడేవాళ్ళు యుద్ధం గురించి మాట్లాడతారు,
నిలబడనివ్వరు, తొందరపెడతారు, ఆగ్రహం, ఆవేదన ప్రకటిస్తారు,
కొత్తవ్యూహాలు రచిస్తారు, గొంతెత్తి నినదిస్తారు, జెండా ఎగరేస్తారు,
యుద్ధం గురించి మాట్లాడేవాళ్లు యుద్ధం గురించే ప్రసంగిస్తారు.

యుద్ధం చేసేవాళ్ళ సంగతి వేరు. వాళ్ళు దేహంతో, మనసుతో,
సకలేంద్రియాలతో సదా సన్నద్ధంగా ఉంటారు, అరవరు, మాట్లాడరు
ఏ అలికిడినైనా పసిగట్టే మెలకువ వాళ్ళది, మరణంనుంచి జీవితాన్ని
జల్లెడపట్టే గుసగుసతప్ప వాళ్ళ దగ్గర అదనంగా మరే శబ్దముండదు.

యుద్ధంలో పీకలదాకా కూరుకుపోయినవాళ్ళది భలే వైఖరి, ఏ
చెట్టుమాటునో పొంచిఉంటూనే వాళ్ళొక పక్షి ఈకతో ఆడుకుంటారు,
రాలుతున్న పండుటాకుని వేళ్ళతో తడుముకుంటారు, అప్పుడొక
చిన్ని ఉడత కనబడ్డా సొంతమనిషి కనబడ్డట్టు సంబరపడిపోతారు.

About War

Those who speak of war speak only of war:
restless and impatient, voicing anger and sorrow,
plotting forth strategies, raising slogans and flags—
those who speak of war can only speak of war.

Those who wage war are entirely different:
body, mind, and every sense primed in vigilance;
they do not shout or speak—around them lingers
only the whisper that sifts life from death.

Those neck-deep in war hold a curious grace:
lying in ambush, playing with a feather,
they trace with fingertips a falling yellow leaf,
and welcome a squirrel as if finding their own kin.

నునులేతప్రభాతవేళ

నునులేతప్రభాతవేళ నా చుట్టూ విద్యుదయస్కాంతక్షేత్రం
తెల్లవారుతూనే ఎదట పరిమళిస్తున్న సముద్రం, పొద్దున్నే
లేచి రెండుచేతుల్తో నా కళ్ళు తడుముకుంటే చేతుల్లో తేనె
మరకలు, మేలుకున్న కలల్లోంచి రాలుతున్న పుప్పొడి.

కొమ్మ కొమ్మనా ప్రతి రెమ్మచుట్టూ కాంతిపొర, ఎక్కడో స్విచ్చి
నొక్కుతూనే ఇక్కడ జ్వలించిపోతున్న ఫిలమెంట్లు. ఇప్పుడు
నా దేహమొకతీగగా ప్రకంపిస్తున్న విద్యుత్ ప్రవాహం,
వేడెక్కుతున్నకొద్దీ సువాసనవెదజల్లుతున్న విద్యుద్దీపం.

ఇప్పుడు ప్రతిచోటా గెలవవలసిన అవసరం లేదనిపించింది
ఎన్నిసార్లైనా ఓడిపోయినా పర్వాలేదనిపించింది, ఈ తొలి
వేకువ తీపిదనం కోసం సమస్తం కోల్పోగలననిపించింది.
గెలుపుకీ, ఓటమికీ సంబంధంలేని దేశం నాదనిపించింది.

In the Tender Dawn

In the tender dawn, a magnetic field gathers;
at daybreak, an ocean of fragrance swells before me.
Waking and rubbing my eyes with both hands,
honey stains my palms, pollen falls from waking dreams.

A sheath of light wraps every bough, every twig;
a switch flicked somewhere, and filaments blaze here.
My body trembles like a wire in a surging current,
an electric lamp exhaling fragrance as it heats.

I know now I have no need to win at every turn;
no matter how often I lose, it does not matter.
For a dawn this sweet, I'd gladly give up the world;
the place I call my own is not touched by gain or loss.

ఆగలేని తంత్రులపకంపన

ఫరీదుద్దీన్ అత్తర్ కావ్యంలాగా ప్రభాతమొక
పక్షులసభగా పలవరిస్తున్నవేళ. పచ్చని
దిరిసెన పూలమధ్య ఒక పిట్ట, నింగి
కిందకువంగి పూచిన పువ్వులాగా వాలింది

మందిరంలో అప్పటికే ధ్యానంలో ఉన్నవాళ్ళ
పక్క మరొక ధ్యాని ప్రవేశించినట్టు పక్షి
వాలిన క్షణం పూలలో మృదుకలవరం.ఆ
తుళ్ళింత కొంత మేఘాలకు కూడా తాకింది.

కొంతసేపటికి పక్షి ఎగిరిపోయింది. ఏమి
మిగిలిందక్కడ? ఎందుకు ఆ కలయిక?
పక్షివాలి మరునిమిషం తేలిపోయినచోట
రాగానంతరం ఆగలేని తంత్రులపకంపన.

After the Bird Took Flight

Like Fariduddin Attar's poem[24], dawn murmurs
in a gathering conference of birds.
Amid green Siris[25] blossoms, a bird alights—
the sky bending low like a flower in bloom.

As a lone seeker steps into a shrine where others
are already deep in meditation, a settling presence
stirs a gentle flutter among the flowers,
a tremor rippling outward even to the clouds.

After a moment, the bird took flight.
What lingered there? Why that brief communion?
Where it perched and floated away the next instant:
like strings that still tremble after the raga ends.

రహస్య చిత్రలిపి

ఏమైతేనేం, వసంతం అడుగుపెట్టింది,
కుదురుకుంది, నిశ్చింతగా కోకిల
ఈ మధ్యాహ్నం ఎక్కడనో నిద్రపోతోంది.

రోడ్లతో, బ్రిడ్జిలతో, భవనాలతో
కిక్కిరిసిన ఈ నగరం మధ్య
ఒక ప్రాచీనదేశాన్ని గుర్తుపడుతున్నాను.

ఈ వేళలు కుమ్మరిస్తున్న వెలుతురులో
నా దగ్గరున్న రహస్యచిత్రలిపి
కొద్దికొద్దిగా గుర్తుపట్టాను.

పోల్చుకున్నకొండగుర్తులు ఆసరాగా,
ఎవరికీ అక్కర్లేని విస్మృతనిధికోసం
నేనొక్కణ్ణే సాహసయాత్ర మొదలుపెట్టాను.

The Secret Hieroglyph

At last, spring has stepped in
and settled. Somewhere in the afternoon heat,
the koel sleeps without a care.

Hemmed in by roads, bridges, and towers,
in the dense belly of this crowded city,
I begin to trace an ancient land.

In the light poured out by these passing hours,
I begin to decipher, sign by sign,
the secret hieroglyph close to my heart.

Guided by waypoints matched and mapped,
for a forgotten gold no one cares to seek,
I set out on this perilous quest—
alone and adrift.

ప్రియదేహాలు దగ్గరవుతున్నట్టు

ఏం జరుగుతుందో తెలీదుకానీ, ఒక్కసారి
సుడిగాలికట్టలు తెంచుకుంటుంది, ఎక్కడిదో
ఏదో ఉద్వేగం ఎవరో తోస్తున్నట్టుమీదపడి
చుట్టుముడుతుంది, ఉక్కిరిబిక్కిరి చేసేస్తుంది.

వెలుతురుపొంగేకళ్ళతో, పరిమళాలకురులతో
అంతదాకా నీ చుట్టూ కదలాడే వసంతం
జడముడి విడి నల్లమబ్బులాగా కేశరాశి
ముఖాన్ని కప్పేస్తుంది, కళ్ళుమూత పడతాయి.

వాసంత పూర్వాహ్ణాల కించిత్ వెచ్చదనం
ఉన్నట్టుండి తేమగాలిగా మారి వాలుగా
నీ చుట్టూ గిరికీలు కొడుతుంది, ప్రియదేహాలు
దగ్గరవుతున్నట్టు మట్టివాసన మత్తెక్కిస్తుంది.

పూలరేకలు చెదిరిపోయి, తెరలుతెరలుగా
జల్లుఒళ్ళంతా తడిపిపోతుంది, కొన్ని క్షణాలు
నిన్ననిలవనియ్యని మహోద్రేకంతో కాలం
కంపించిపోతుంది, అప్పుడు వాన వెలుస్తుంది.

The Sudden Downpour

No one knows how it begins, but all at once
a whirlwind bursts its banks; out of nowhere
some surging fever rushes in like a shoving hand,
encircling, leaving you breathless and overwhelmed.

Spring, that danced about you until this moment
with eyes brimful of light and fragrant hair,
loosens her braid: tresses spill like dark clouds
to mask the face, forcing the eyes to shut.

The faint, gentle warmth of spring forenoons
turns damp and veers into a spiral around you;
like beloved bodies drawing close in passion,
the sudden scent of earth leaves you drunk.

Flower petals scatter; sweeping curtains of rain
soak every limb. For a few frantic moments,
time shivers in a fever that will not let you be—
and then, just as suddenly, the downpour clears.

మరొక ప్రయాణం మొదలు

ఏప్రిల్ సాయంకాలం. కురిసి వెలిసిన వాన .
కనుచూపు మేరంతా ఒక ప్రాచీన నిశ్శబ్దం,
కరెంటుపోయింది. ఇంకా ఎలక్ట్రిక్ తీగలు పడని
నీ చిన్నప్పటి గ్రామాల వెలుతురు నీ చుట్టూ.

ఆకాశానికి అడ్డంగా పిండి విదిలించి చెట్ల
కొమ్మలమీద ఆరేసిన ఎండ.ఆకులకొసలు
కురుస్తున్న కాంతితునకలు, రోడ్లమీద
మళ్ళా మనుష్యసంచారపు తొలిక్షణాలు.

పల్చనిగాలిలాగా చీకటి. అపార్టుమెంట్ల టవర్లు
ఎక్కుతూ పున్నమిచంద్రుడు. ఎవరో సైగ
చేసినట్టు మేడపైకి వెళ్తావు, పిట్టగోడదగ్గర
కుర్చీలాక్కుని కూచుంటావు, మళ్ళీ కిందకి.

నీకు చాలా ఇష్టమైన మనిషి ఇంటికివచ్చినట్టు
నీలో ఒక కలవరం. సంభాషణ మొదలుపెట్టలేని
అశక్తత. వినాలో మాట్లాడాలో అర్థంకానితనం.
ఏదో పుస్తకం తెరిచి పుటలు ఊరికే తిరగేస్తావు.

నీలో ఏదో జరుగుతోందని నీకు తెలుస్తుంది
మళ్ళీ పైకి వెళ్తావు, మేడమెట్లమ్మట విరిగి
పడుతున్న అలలు. తళతళలాడే నీడలమధ్య
నావలాగా డాబా. మరొక ప్రయాణం మొదలు.

Another Journey Begins

An April evening. The rain clears and lets go;
as far as the eye can see, an ancient silence falls.
The power goes out. Around you falls the soft light
of your childhood village, untouched by electric wire.

Sunlight, wrung out and hung across tree boughs to dry;
shards of bright light dripping from the tips of leaves;
and down on the streets, the first hesitant moments
of people stepping out, resuming their routine paths.

Darkness sifts in like thin air. The full moon
begins its slow ascent over the apartment towers.
Summoned as if by an unseen sign, you climb to the roof,
pull a chair beside the parapet, sit, and step down again.

A quiet flutter inside, as if someone dearly loved
has arrived at your door: helpless to begin a word,
torn between listening and speaking, you open a book
and turn page after page without reading a thing.

You know then that something is stirring within you.
You climb upstairs once more: waves breaking softly
along the staircase, the terrace afloat like a ship
amid gleaming shadows. Another journey begins.

తీరికలేనంత తీరిక

వసంతఋతువు రాగానే
బషో ఇంటిముందు
కవితలు ఝుమ్మనిమూగాయి,
బయటకి రమ్మని పిలిచాయి.

తలుపు తెరుచుకుని, నెమ్మదిగా,
తనని పిలిచిందెవరని చూసాడు
తనకూ, పూజియామాకుమధ్య
తెరలాగా వసంతధూళి.

కురుస్తున్న చెర్రీవానలో
తడుస్తూ ఇంట్లోంచి బయటకి
నడిచాడు, మళ్లా ఇంట్లోకి–
వస్తూపోతూ గడిపేసాడు.

జీవితసమస్తవ్యాపకాల్నీ
పక్కకునెట్టేసాడు, ఒకింత
తీరికకోసం తీరికలేకుండా
తిరిగాడు, ఎందుకిట్లా

అని అడిగితే, 'చూడు,
కోకిలకి కూడా తీరికలేదు
పాడుతూ, ఎగురుతూ
మళ్లాపాడుతోంద'న్నాడు.

A Leisure Beyond Leisure

The moment spring arrived,
poems swarmed outside Bashō's[26] hut,
humming, calling him out.

Opening the door, he looked:
between himself and Mount Fuji[27]
hung a curtain of spring dust.

Soaked in falling cherry blossoms,
he walked out, then stepped in—
passing the day crossing his sill.

Casting aside all daily chores,
he wandered without a pause,
busy chasing a wink of leisure.

When asked why, he smiled:
"Look, the cuckoo has no rest—
she sings, takes flight,
and starts singing once more."

మా వూళ్లో మా చిన్నప్పటి ఇంటిచుట్టూ

మా వూళ్లో మా చిన్నప్పటి ఇంటిచుట్టూ
వెదురుకంచె, దానికి రెండు తలుపులు,
వీథిగుమ్మం దాటితే ఊరు, పెరటి తలుపు
తెరిస్తే పాలపూలఅడవి, జెండాకొండ.

ఒకరోజు వీథి తలుపు తెరిచి మా నాన్న
నన్ను మొదటిసారి బడికి తీసుకెళ్లాడు,
మరొకరాత్రినేనాదారినే మా నాన్న
కన్నుగప్పి నవయవ్వనంలో అడుగుపెట్టాను.

తక్కినరోజుల్లో ఎవరు ఏ దారిన నడిచినా
వసంతకాలం వచ్చినప్పుడు ఆ పెరటిదారిన
దేవతలెవరో ఊరేగింపుకి తరలినట్టు
ఊరంతా బాజాలు మోగుతుండేవి.

చిగురించిన చింతతోపులమధ్య, గాటు
వాసన కొట్టే కొండసంపెంగలలోయలో
అడవిరాజులు వేటకి బయలుదేరారిప్పుడు
అనేవాడు మా అన్నయ్య గుసగుసగా.

ఇప్పుడా ఇల్లు లేదు, ఆ తలుపుల్లేవు,
అడవిదేవతలకోసం పాడుకున్న ఆ పాటల్లేవు
అయినా ప్రతి వసంతవేళానేనెక్కడుంటే
అక్కడే పెరటితలుపు తెరుస్తోంది కోకిల.

Around My Childhood Home

A bamboo fence enclosed our childhood home
with two gates: step past the front door,
and the village began; open the back gate,
and the milk-flower forest rose to ancient hills.

One morning Father unlocked that front gate
to walk me to school for the very first time;
another night, stealing past his watchful eyes,
I slipped out that same door into early youth.

On ordinary days, people walked either path,
yet when spring came, festive drums resounded
as though unseen deities had set out in procession,
marching into the wild along that rear path.

Through tender tamarind groves, down the valley
pungent with the musk of mountain champak,
"The tribal gods are out on the hunt now,"
my elder brother would whisper in my ear.

That house is gone now, those gates are no more,
gone too the songs sung for the forest gods;
yet with every returning spring, wherever I may be,
the koel comes and opens that back gate again.

వసంతం నగరాన్ని జల్లెడ పట్టింది

వసంతం నగరాన్ని జల్లెడ పట్టింది
ఈ జల్లెడలో పలచనవి
పైకి తేలుతున్నాయి, మరీ
బరువైనవి కిందకి దిగుతున్నాయి.

టవర్లు, భవనాలు, ఫ్లై ఓవర్లు
కిందకి జారుతున్నాయి, కొమ్మలు,
చిగుళ్లు, కిందకి వాలిన రేలపూల
గుత్తులుకూడా పైకి ప్రవహిస్తున్నాయి.

ఎప్పటికప్పుడు కూలుస్తూ, కొత్తగా
నిర్మిస్తున్న ఈ నగరం ఎప్పటికీ
పూర్తికాని వాక్యం, ఏమంటున్నదో
అర్థంకాని ఒక అసమాపకక్రియ.

ఈ సగంసగం భాషను సరిదిద్దే
రహస్యం కోకిలకొక్కదానికే తెలుసు,
కనుకనే కాబోలు పలికిన మొదటి
అక్షరాన్నే మళ్లీ మళ్లీ పలుకుతున్నది.

Spring Has Sifted the City

Spring sifts the city through a sieve:
what is weightless rises up,
what is heavy sinks below.

Towers, tenements, and flyovers
slide into the dust; boughs, shoots,
even drooping sprays of laburnum[28]
drift upward into light.

Razed and rebuilt day after day,
this city is an unfinished sentence,
an incomplete participle
whose meaning none can decipher.

Only the koel holds the secret
to mending this broken tongue:
perhaps that is why, over and over,
she chants the very first syllable
into the quiet air.

మెంగ్ హావోరానూ, నేనూ

I can do no more than kneel to his pure fragrance

— Li Po

ఇంకొంతసేపట్లో ఆఫీసుకి వెళ్లాలి, అక్కడ ప్రపంచం
అనేకకంఠాల్తో, ముఖాల్తో నన్ను కలవడానికొస్తుంది
ఇప్పుడు, ఈ కొద్ది క్షణాలే నావి, పొద్దుణ్ణించీ
వినిపిస్తున్న కోకిలగొంతులో ఇప్పుడెంతో ఆతృత.

జారిపోతున్న జీవితాన్ని కొంతైనా చేజిక్కించు
కోవాలన్న ప్రలోభం, చీనాకవుల కవిత్వం
మధ్య కొన్ని క్షణాలపాటు సీతాకోకచిలుకగా
అదృశ్యమైదానాలమీద రెక్కలు చాపుతాను.

టెలిఫోన్ కాల్స్ మొదలవుతున్నాయి, ఈ రోజు
నేనెట్లా గడపాలో మరెవరో నిర్దేశించబోతున్నారు,
ఏ కొమ్మ నీడనో కోకిల మౌనం వహించింది,
నిజంగా నేనీ నగరాన్ని ఒదిలిపోగలనా?

చీనాకవి మెంగ్ హావోరానూ నేనూ ఒక్కలాంటివాళ్ళమే
వసంతంవిప్పారిన కొండల్ని చూసినప్పుడు కొండల
దగ్గర గడపాలనుకుంటాం, కొంగల్ని చూసినప్పుడు
కొంగలదగ్గర, నగరాల్లో జీవిస్తున్నప్పుడు నగరాల్లోనే.

Meng Haoran[29] and I

I can do no more than kneel to his pure fragrance

— Li Po

Soon I must leave for the office, where the world
comes to meet me in a hundred faces and voices.
Only these few lingering moments belong to me;
even the koel's voice now sounds an eager hurry.

The restless urge to salvage what remains
of a life slipping away: wishing to become
a butterfly amid ancient Chinese verse,
I spread my wings across invisible meadows.

Phone calls begin their chime. From this hour on,
others will dictate how I must spend my day.
The koel falls silent beneath some leafy bough.
Can I ever truly walk away from this city?

Meng Haoran and I are cut from the same cloth:
watching spring unfold on hills, we long for hills;
gazing at egrets, we want only the company of egrets;
and when living in cities, we live wholly in the city.

ఆఫీసులో పనిమధ్య

ఆఫీసులో పనిమధ్య, చుట్టూ కాగితాలు, ఎదట
పార్కులో ఒకటే మారాం చేస్తున్న కోకిల

బల్లమీద అదేపనిగా వచ్చిపడుతున్న
ఆదేశాలు, పైనుంచి కిందకి, కిందనుంచి పైకి
సరసర పాకుతున్న కాగితాలు, ముట్టుకుంటే
చాలు చేతులమీద మరకలు, గాట్లు.

చిన్నపిల్లలా కోకిల నా చుట్టూ గీపెడుతూ
పిలవగానే పరుగెత్తుకు రమ్మంటున్నది, చిన్నప్పుడు
ఏ పిల్లవాడూ అటలకోసం నన్నిట్లా పిలవలేదు, నవ
యవ్వనవేళ ఏ యువతీ నన్నిట్లా అల్లరిపెట్టలేదు.

జీవితం సగం గడిచిపోయింది, ఇప్పుడెందుకమ్మా,
కోకిలమ్మా, నన్నొక తల్లిని చేసి మైమరపిస్తావు?

In the Office, Amidst Work

Buried in work at my desk, hemmed in by files,
while outside in the park, the koel whines like a child.

Orders pile ceaselessly high across the table,
papers rustling, creeping upward and downward:
a single touch leaves across your fingers
ink-smudged stains and stinging cuts.

Yet like a willful child, she circles and cries,
demanding I come running the moment she calls.
In childhood, no playmate ever called me out so;
in early youth, no girl ever teased me this way.

Half a life gone by: why now, dear koel,
make me a mother, undone with love?

గూగుల్ ఎర్త్‌లో కనబడని దేశం

కృష్ణపక్షపు రాత్రి. ఒక్కణ్ణీ డాబామీద, ఆకాశంలో పెద్ద
పిక్సెలు మాపు ఒకటి తెరుచుకుంటున్న వెలుతురు,
అంతదాకా జీవితక్షేత్రమంతా ఆవరించిన నగరం
నాకు తెలీకుండానే ఎప్పుడో మినిమైజయిపోయింది.

స్వర్గంనుంచి నదివాలులో కొట్టుకొస్తున్నబంగారుముద్ద
చంద్రుడు. పందుగడ్డిలో మగ్గబెట్టినమామిడిపండు
తొడిమమీద జీడి వెండిచార, కొండరెడ్ల ఇళ్ళల్లో
అటకమీద బోర్లించిన సేవెండిగిన్నెల జానువెలుగు.

మాటలకంటుకున్న మట్టి రాలి, సుగంధం స్రవిస్తున్న
వేళ, ఆకాశవీథిలో నా చిన్నప్పటిగ్రామాల యాస
మాట్లాడేవాడిల్లా జాబిల్లి పలకరించాడు, గూగుల్
ఎర్త్ లో కనబడని దేశపటం తెరిచి చూపించాడు.

A Country Unseen on Google Earth

A waning night. Alone on the terrace,
light unrolls a vast pixel map in the sky;
the city that once filled all my days
slips into the dark, minimized unseen.

A lump of gold in heaven's stream: the moon,
a silver streak of sap on straw-cured mangoes,
the quiet gleam of German-silver bowls[30]
upturned on lofts in Konda Reddi huts.

As dust flakes off words and fragrance flows,
the moon greets me across the wide night
in the rich dialect of my childhood villages,
unrolling a map no Google Earth can trace.

తెల్లవారుజాము మూడున్నర

తెల్లవారుజాము మూడున్నర: కొన్ని స్వరాలు నేల
నుంచినింగికీ, నింగినుంచి నేలకీ ప్రయాణిస్తున్నాయి,
నిద్రలో చంద్రుడికి చేరువగా జరిగిన చెట్లు, భూమిలో
బంగారం, ఓషధుల్లో అమృతం పేరుకుంటున్న నిశ్శబ్దం.

అక్కడ నగరానికి చోటు లేదు, వార్తాపత్రికలింకా
రోడ్డున పడలేదు, ఇప్పుడొక వైణికురాలు సాధనకై
తీగలు సవరిస్తూండవచ్చు, ఎక్కడో ఒక సాధువు
రాత్రంతా పడ్డ వేదన ప్రార్థనగా మారుతుండవచ్చు.

నిర్విరామంగా కురిసిన వెన్నెలతో జలాశయాలన్నీ
నిండిపోయినట్టొక లేతతెమ్మెర. మరికొంత సేపట్లో
నీళ్ళు వదుల్తారు, ఇంటికొచ్చి కుళాయి తిప్పినట్టు
కోకిల ఆకాశపు మూత తీసేస్తుంది, తెల్లవారుతుంది.

Three-Thirty in the Morning

Three-thirty in the morning: stray notes
drift between earth and sky, sky and earth;
trees lean closer to the moon in sleep;
gold gathers in mines, nectar in healing herbs.

There is no room for the city here;
newspapers have not yet hit the streets.
A veena[31] player gently tunes her strings;
a monk's deep anguish turns to prayer.

A cool breeze stirs, as if all reservoirs
brimmed with unceasing moonlight.
Soon the morning taps will be turned on:
the koel lifts the sky's lid, and day breaks.

నగరం పూర్తిగా నిద్రపోయాక

నదిమీద లాంచీలు తిరగడం ఆగిపోయాక
జాలర్లు వలలు బిగించడం మొదలుపెట్టినట్టు
నగరం పూర్తిగా నిద్రపోయాక ఆకాశంలో
ఒక సంగీతసమారోహానికి తెరతీసారు.

రూపకం మొదలవుతూనే తారాగణం తెర
వెనక్కి తప్పుకుంది, కాశీపట్నంపెట్టెకుండే
అద్దాలకంతలాగా చిల్లుపడ్డ ఆ తెరలోంచి
రాత్రంతా పాలపుంత కారిపోతూనే ఉంది.

ఏ భాషలో ఎవరు రాసిన గేయమో,
శిశువులు మాత్రమే అర్థం చేసుకోగలరు,
తెల్లవారుతూనే మరొకసారి పాడమని
కోకిలనడిగితే గొంతంతా పాలవాసన.

Once the City Is Fast Asleep

Just as fishermen begin setting their nets
when launches cease roaming across the river,
once the city has fallen sound asleep,
the curtain rises on a concert in the sky.

The play begins, and the starry cast
slips quietly away behind the screen;
pierced like peepholes in an old bioscope box,
the curtain lets the Milky Way spill all night.

In what tongue, written by whose hand:
only suckling babes could ever understand.
At dawn, when I ask the koel to sing it once more,
her throat is sweet with the scent of milk.

మాగ్రామదేవతను నీళ్ళతో అభిషేకించాను

నిప్పులు కురుస్తున్న వేసవివేళ మాగ్రామదేవతను
నీళ్ళతో అభిషేకించాను, కొత్తచీర చుట్టాను, నుదుట
కుంకుమదిద్దాను, అడవిని, చెట్లని, కొండల్ని
కళ్ళారాచూసుకున్నాను, చూసింది కళ్ళకద్దుకున్నాను.

ఒంటినిండా పసుపురాసుకున్న కోదుపడుచుల్లాంటి
రేలచెట్లమధ్య, పండుగురివిందతీగల పాటలాధరాలతో
అనాదిగా వనదేవతలు ఆ లోయలో పాడుతున్నపాటలు
చిన్నప్పుడు వెన్నెల్లో విన్నట్టే మళ్లా ఆ ఎండవేళ విన్నాను.

ఇంతదాకా తెలుసుకున్నవన్నీ అక్కడ మర్చిపోయాను,
ఇన్నాళ్ళుగా మర్చిపోయినవన్నీ గుర్తుతెచ్చుకున్నాను, ఈ
ముషిడిచెట్లనీడనే ఆమెనొక ఆదివాసి తొలిసారి చూసాడు.
ఆ పూర్వమానవుడిలో నా ముఖాన్ని నేనిపుడు గుర్తుపట్టాను.

I Bathed Our Village Goddess with Water

In the fire-raining heat of summer,
I bathed our village goddess with water,
wrapped a new saree, set kumkum on her brow,
and pressed the vision of the woods to my eyes.

Amid golden laburnums like young Khond[32] girls
smeared head to toe in turmeric, forest spirits
with lips red as wild scarlet berries
sang ancient songs I heard once in childhood light.

All I had learned till now, I unlearned there;
all I had long forgotten, I remembered.
In this bitter shade an ancient tribesman
first beheld her—and in him, I see myself.

మబ్బులు సరిదిద్దాయి

బీరేశ్వరసేన్ నీటిరంగుల చిత్రంలాగా
జూలై ఆకాశం, పలచటి నీటిరంగు
మొదటిపూత ఆరకుండానే అద్దిన
పేయిన్స్ గ్రే లా మబ్బుల ముద్దలు.

భూమ్యాకాశాలమధ్య చుంబనానంతర
నిశ్శబ్దం. చిత్రకారుడి మహోద్వేగం
రంగుగా మాత్రమే మారగలిగినట్టు
తడిసినదిగంతం మీద ధూసరఛాయ.

నువ్వింక ఆందోళన చెందనక్కర్లేదు
కాగితం మీద రంగులొకదానితో ఒకటి
కలిసిపోకుండా దూదిపింజతో
అద్దినట్టు మబ్బులు నిన్ను సరిదిద్దాయి.

The Clouds Have Set You Right

A July sky like a Bireswar Sen[33] watercolor:
clumps of cloud dabbed in Payne's grey[34]
before the first wash of pale tint
has had time to dry across the paper.

Between earth and sky, the quiet after a kiss;
as though an artist's fierce desire
could only ever dissolve into color:
an ashen shade across the sodden horizon.

You no longer have to worry now.
Like cotton gently dabbing wet paper
so running paints will not bleed together,
the clouds have set you right.

రాత్రంతా వ్యాకుల రాగం

ఉర్దూమహాకవి గుండెచప్పుడులాగా
రాత్రంతా వాన. నిద్రపట్టని ప్రేమతో
మీర్ విలపిస్తే, అంత బిగ్గరగానా
అంటూ పొరుగువాడి సణుగుడు.

ఒకే ఒక్క తంత్రిమీద జీవితకాలరక్తినీ
విరక్తినీ సాధనచేస్తున్న నిర్విరామధ్వని,
పల్లెల్లో అపరాహ్ణాల తీరికలో గృహిణులు
ఒకరికొకరు నోరారావెళ్ళబోసుకునే సొద.

వరిమొలకలు ఊడ్చినతరువాత రైతుకి
వానతోతప్ప మరిదేంతోనూ పనిలేనట్టే,
నాతో తప్ప మరిదేంతోనూ పనిలేనట్టు
నా కిటికీపక్క రాత్రంతా వ్యాకులరాగం.

A Raga of Restless Longing

Like the heartbeat of the great Urdu poet,
rain falls all night. As Mir[35] weeps
in sleepless love, a neighbor grumbles:
Must he lament quite so loud?

The tireless drone on a solitary string
rehearsing a lifetime's passion and despair;
sorrows village women pour out together
in the quiet leisure of empty afternoons.

Just as a farmer needs only the rain
once green paddy shoots are set in earth,
this song has no one to turn to but me:
beside my window all night, restless longing.

ఉస్మాన్‌సాగర్ ఒడ్డున

ఉస్మాన్‌సాగర్ ఒడ్డున సాయంకాలం
కానుగచెట్లు వసంతాన్ని కురుస్తున్నాయి.
మనసువిప్పి మాటాడుకునే మాటల్లా
చెరువుఅంచుల్లో చిన్నచిన్న అలలు.

'అటుచూడు, ఆ కొంగ' అందామె, నీలి
తరగలమీద బంగారు తునకలు తేలుతున్న
చోట, గాథాసప్తశతినుండీ అదక్కడే
నిలబడ్డట్టుంది, ఆ మాటలప్పటివే.

ఆమెను తదేకంగా చూసాను, మేమొక
సంధ్యానిశ్శబ్దం పంచుకోవాలనుకున్నాం.
ఆ కొంగని పదేపదే చూసాను, ఏ నిశ్శబ్దం
ఎవరితో పంచుకోవాలని దాని తపస్సు?

అటూ ఇటూ తిరిగాం, ఆ పైన వచ్చేసాం,
మా నిశ్శబ్దాన్ని అక్కడ వదిలిపెట్టామో, ఆ
నిశ్శబ్దాన్ని వెంట తెచ్చుకున్నామో, గుర్తుగా
మిగిలినవి కొంగ,కానుగపూలగాలి.

On the Banks of Osman Sagar[36]

Dusk on the banks of Osman Sagar:
pongamia[37] trees shower down the spring.
Like words murmured from an open heart,
gentle ripples lap along the shore.

'Look there, that crane,' she said,
where flakes of gold float upon blue waves.
Standing there since the *Gatha Sattasai*[38],
and her words, too, are from that distant past.

I looked at her intently; we had hoped
to share a quiet hush between us at dusk.
I looked again at the bird: what silence,
and with whom, does it wait to share?

We wandered a little, and then returned.
Whether we left our silence behind there
or brought it back with us—all that remains,
left behind: the crane and the pongamia scent.

ఈ నిప్పునెవరు ఎప్పుడు రగిలించారో

ఈ నిప్పునెవరు ఎప్పుడు రగిలించారో, శీతల
మేఘాలింకా ఎగసనదోస్తున్నాయి, ఇన్నాళ్ళూ
కోకిల పాడిన దుఃఖం ఆకాశమెలా భరించిందో
దిక్కులన్నీ ఇప్పుడు కరిగి నీరై కురుస్తున్నాయి

ఆకాశమంతా మబ్బు కమ్మినప్పుడు నీకేంచేయాలో
తెలియదు, రాత్రంతా నీ కిటికీ దగ్గర నిలబడి
కోకిల అరుస్తూనేవుంది. అది నీ నిద్రలో చొరబడి
కలలు తుంచేస్తుంటే నీకేంచేయాలో తెలియదు.

ఈ విచిత్రమైన ఋతువు ప్రతి ఒక్కరికీ ఒక
పిలుపు పట్టుకొస్తుంది. తూనీగలకుపచ్చిక,
రైతుకిపొలం, పిల్లలకి బడి, ఒక్క కవిని మాత్రమే
సోమరిగా కూచోబెట్టి ఆకాశాన్ని కానుక చేస్తుంది.

ఈ కానుకనేం చేసుకోవాలో నీకిప్పటికీ తెలియదు,
ఒదులుకోలేని ఇష్టంతో నీముందొక స్త్రీ నిల్చుంటే
నీకేం మాట్లాడాలో తెలియదు, ఏది వక్షస్థలమో
ఏది హృదయమో నీకిప్పటికీ తేడా తెలియదు.

Who Kindled This Fire, and When?

Who kindled this fire, and when? Cool clouds
still stoke the embers. How long the sky bore
the grief sung by the koel, no one knows;
now all horizons melt and pour in rain.

When darkness clouds the sky, you do not know
what you should do; outside your window all night
the koel cries, breaking into your sleep
to shatter dreams—you do not know what to do.

This strange season brings a calling for each one:
grass for the dragonfly, fields for the farmer,
school for children—leaving only the poet
to sit idle, gifting him the entire sky.

You still do not know what to do with this gift;
when a woman stands before you with helpless love,
you cannot find words; even now, you cannot tell
the difference between the breast and the heart.

దీపంలో ఉన్నదే శలభంలోనూ వున్నది

Something inside the moth is made of fire.

—Rumi

స్టేట్ ఆర్ట్ మూజియంలో చుగ్తాయి గాలరి.ఇంకా
అతిథులురాని విందుబల్లలా. అనుక్షణం ఇక్కడ
పానపాత్రలు నింపిపెడుతూనే ఉన్నారు, హుక్కా
రగులుతూనేవుంది. మత్తిల్లడానికి హృదయాలే లేవు.

'నువ్వంటే నాకెంతో ఇష్టం'అంటుందామె. పచ్చని
చెట్టు లాంటి ఆ దేహంముందు ప్రేమపారవశ్యంతో
నిల్చున్నప్పుడల్లా నా కళ్లల్లో రంపాలు చూస్తుందామె.
'ఇది కరవాలం కాదు, వరమాల' అంటే నమ్మదు.

దేహాల్లో బరువుని తగ్గించాడు చుగ్తాయి. ఆకృతులకు
రెక్కలు తొడిగాడు. అతడి సమక్షంలో నీడలు కూడా
కాంతివిరజిమ్ముతాయి. వస్తువులు కూడా పాటలు
పాడతాయి. నియంతలు కూడా కవిత్వం చదువుతారు.

పైకి చప్పుడు చెయ్యని ఈ చెరువులో ఒక గాలం
వేసివుంది. ఇన్నాళ్లకొక చేప దాని పిలుపు విన్నది.
ఈ ఇత్తడి సెమ్మెలో ఎన్నటికీ ఆరనిజ్వాల. యువతీ,
ఒక్కమాట, దీపంలో ఉన్నదే శలభంలోనూ వున్నది.

What is in the Lamp is in the Moth

Something inside the moth is made of fire.

— Rumi

The Chughtai[39] gallery in the State Art Museum:
a banquet table before the guests arrive.
Goblets are refilled here every hour,
the hookah glows; yet no hearts to fall drunk.

'I care for you so much,' she murmurs.
Yet when I stand in rapture before her,
verdant as a tree, she reads blades
in my eyes: 'No sword,' I say, 'but a garland.'

Chughtai lifted the weight from human clay,
fitting wings to form. In his presence,
shadows shed brilliance, mute things sing,
and even tyrants pause to read verse.

A hook lies cast in this quiet pool;
at long last, a fish has answered its call.
In this brass sconce, a flame that never dies:
Listen, girl: what is in the lamp is in the moth.

నీటిరంగుల చిత్రం

నీటిరంగుల చిత్రం గీయడమంటే ఏమిటి? నీటితో
సంవాదం మొదలుపెట్టడం. చేతుల్తో మాట్లాడటం,
చూపుల్తో వినడం. దృశ్యప్రపంచం మీద ప్రళయం
ముంచెత్తడం, మళ్లా పునఃసృష్టికిపూనుకోవడం.

అనిపిస్తూంటుంది, రైతు చేసే పనికూడా ఇదే కదా,
నీటితో సంవాదం. స్వేదానికీ, మేఘానికీ నిరంతర
సంభాషణ. దుక్కిదున్ని నారుపోసి పైరుపెంచడమంటే
మట్టిరంగుతో బంగారాన్ని చిత్రించే మహత్తరరసవాదం.

ఆ మాటకొస్తే ఒక స్త్రీలో ఒక ప్రేయసిని చూడటమూ
నీటిరంగులచిత్రమే. పారదర్శకంగా ఉంటూనే
పడలేని అశాంతి రేకెత్తిస్తుంది. ప్రేమతో తపించిన
వేళంతా కలలరంగుల్ని కన్నీళ్ళతో చిత్రిస్తూంటుంది.

A Dialogue with Water

What is it to paint in watercolors?
To open a dialogue with water;
to speak with hands, to listen with the eyes;
to flood the visible world, and begin creation anew.

Isn't this what the farmer does as well—
a dialogue with water, unbroken speech
between cloud and sweat? Plowing and planting,
he paints gold from mud: a grand alchemy.

For that matter, to see a lover in a woman
is also watercolor. Transparent,
yet leaving a restless ache; through every hour
of love, painting dreams in colors of tears.

వేపపూల తీపిగాలి

…we stole milk from the cosmos and survived

— Tomas Tranströmer

ఇంకా ఆ వీథినంటిపెట్టుకుని కొంత వేపపూలపరిమళం,
వరద కోసుకుంటూపోయిన ఒడ్డుమీద జేగురురంగుచారలా.
మొదటిసారి నీ చేతినందుకున్నదొక వేపపూల ఋతువులోనే,
తీపిగాలి కూడా రంపంలాగా కోసేస్తుందని తెలిసిందప్పుడే.

మరొక వేపపూలమాసం గడిచిపోయింది, ఈ లోగా నీ దేహం
ప్రతి మలుపులోనూ నేను మునకలేసాను, లోకంకన్నుగప్పి
ఒకరినుంచి ఒకరం పీల్చుకున్నంత మకరందం పీల్చుకున్నాక
కొంత తుమ్మెదలకు వదిలిపెట్టేసాం, కొంత గాలికి, గంధర్వులకి.

ఇక అప్పుడు, ఆ చీకట్లో నువ్వు నన్ను పక్కకు లాక్కుని
నా నోటికి నీ చన్నందించినప్పుడు, విమానాలు భూమ్మీద
దిగేటప్పుడు చక్రాలు నేలని కరిచిపట్టుకున్నట్టు, జీవించడానికి
మిగిలిన చిట్టచివరి ఓపికనంతా నా పెదాల్లోకి తెచ్చుకుంటాను.

Neem Blossom Scent

…we stole milk from the cosmos and survived

— Tomas Tranströmer[40]

Neem-blossom scent still clings to that street,
like an ochre streak on a bank carved by the flood.
In a season of neem blooms, I first took your hand;
it was then I learned even a sweet breeze cuts like a saw.

Another month of neem blooms has passed; meanwhile,
I have plunged into every curve of your body.
Unseen by the world, having drunk our fill of nectar,
we left the rest for the bees, the wind, and the spirits.

And then, when you pull me aside in that darkness
and offer your breast to my mouth—like wheels biting
the earth as a plane touches down, I gather into my lips
the very last strength in me to hold on to life.

అప్పుడప్పుడనిపిస్తుంది

అప్పుడప్పుడనిపిస్తుంది, ప్రేమించినప్పుడు నీ అవస్థ
గ్రీకు ఇతిహాసాల్లో సముద్రయానానికి సంసిద్ధమైన
నావికుల్లాంటిదని.తాళ్ళు, తెడ్లు, తెరచాపలు, తెగింపు,
అన్నీ ఉంటాయి, సానుకూలంగా వీచే గాలితప్ప.

ప్రార్థించడం, ప్రార్థించడం తప్ప మరో దారి లేదు.
అవతలిఒడ్డు కనిపించని ఇవతలితీరం మీద ఒక
శిశువులాగా నిస్సహాయంగా సంచరించక తప్పదు,
ఆకాశం తెరుచుకునేదాకా కైమోడ్చిఉండకతప్పదు.

ప్రయాణసన్నద్ధులైకూడా ముందడుగు పడనప్పుడు
తెలుస్తుంది: ప్రేమించడమంటే ఒకరినొకరు బలవంత
పరుచుకోలేని బలహీనతని, బలమంతా కూడదీసుకు
మరీ కాపాడుకోవలసిన మృదువైన బలహీనతని.

At Times It Seems

At times it seems, when you are in love,
your plight is like sailors in the Greek epics
ready for the sea: ropes, oars, sails, and daring—
all are at hand, except a favoring wind.

There is no way left then but to pray and pray;
to wander helpless as a child on this shore
with the far bank out of sight; to wait
with folded hands until the sky opens.

Poised for the voyage, yet unable to move,
you learn what loving is: a weakness
that cannot force another, a tender frailty
you must gather all your strength to guard.

ఇద్దరు స్త్రీపురుషులు ప్రేమలో పడ్డప్పుడు

ఇద్దరు స్త్రీపురుషులు ప్రేమలో పడ్డప్పుడు అన్నిటి
కన్నా ముందు తామెంతో నిస్సహాయులమని
తెలుసుకుంటారు, తెరవకూడని తలుపు, తినకూడని
పండు, ఒకరికొకరు చేరువకాలేరు, తప్పించుకోలేరు.

రెంబ్రాంట్ చిత్రించిన ఆడం, ఈవ్‌ల్ని చూసినప్పుడు
నాకొక్కసారిగా అర్థమయ్యింది, ప్రేమలోపడటమంటే
నిరంతరసంభాషణలో కూరుకుపోవడమని, ఫోన్లు
స్విచ్ఛాపు చేసినా మాటలు కొనసాగుతుంటాయి.

ప్రేమలో పడటమంటే కేవలం శరీరంతోనో, కేవలం
హృదయంతోనో బతకలేమని తెలియడం, బహుశా
అందుకేనేమో, ఏ ఒక్కరి శరీరం ఇసుమంత
స్పందించినా మరొకరికి గుండె పిండేసినట్టుంటుంది.

When a Man and a Woman Fall in Love

When a man and a woman fall in love,
they learn before all else how helpless they are:
a forbidden door, a forbidden fruit—
they can neither come near nor break away.

Looking at Rembrandt's[41] Adam and Eve,
I understood at once that falling in love
is sinking into endless conversation;
even with phones switched off, the words go on.

To fall in love is to learn we cannot live
by the body alone, or by the heart alone;
perhaps that is why, at the slightest tremor
in one body, the other's heart is wrung raw.

ఒట్టి మరక

కళ్ళకిగంతలు కట్టుకుని ఒకరినొకరు మనసుతో
పట్టుకుంటూ మీరాడుకున్నంతకాలం ఆడుకున్నాక
ఆమె హఠాత్తుగా నీ చూపులు విదిలించుకుంటూ
నా మత్తు వదిలిపోయింది, తక్కింది నీ ఇష్టమంది.

ముదురుపసుపులో ముంచి తేల్చిన శరత్సంధ్య.
నిన్నుసుసంపన్నం చేసిన నిన్నకాలం, మొన్న
కాలం నేడు నువ్వు వదిలించుకోలేని ఋణదాతలు.
ఏప్రిల్ కాదు, అక్టోబరు ఒక క్రూరమైన నెల.

ఇద్దరూ కలిసి ఒకేకలకంటూండగా ముందెవరికి
మెలకువవచ్చేస్తుందో, వాళ్ళు అదృష్టవంతులు.
పీల్చుకున్నంత పీల్చుకుని తుమ్మెద ఎగిరిపోయాక
అక్కడ పడివుండేది పువ్వుకాదు, ఒట్టిమరక.

A Mere Stain

After playing as long as you could, blindfolded,
catching hold of each other with the heart,
she suddenly shakes off your gaze and says:
'My spell has broken; the rest is up to you.'

An autumn dusk steeped in deep yellow.
The yesterdays and days before that enriched you
are now creditors you cannot shake off.
Not April—October is the cruel month.

When two are dreaming the same dream together,
the one who wakes up first is the lucky one.
Once the bee has drunk its fill and flown,
what lies there is no flower—only a stain.

కాఫ్కాకథలోలాగా

కాఫ్కాకథలోలాగా ఇన్నాళ్ళూ నువ్వొక ద్వారం
ముందు నిల్చున్నావు, తెరిచిఉందో, మూసి
వుందో, నీకోసమో, మరెవరికోసమో, అడుగు
పెట్టవచ్చో, అడగరాదో తేల్చుకోలేకోలేకపోయావు.

ఇంతకాలం ద్వారం ముందే తచ్చాడినా గోడ
గురించే ఆలోచించావు. ఇన్నాళ్ళూ ఆ తలుపు
నీ కోసమే తెరిచిఉందని అది మూసేసాకనే
తెలుసుకున్నావు, అచ్చం కాఫ్కాకథలోలానే.

ఇంతకీ, కాఫ్కా చూడని ముగింపు నీ కథలో.
బయట తలుపు మూసెయ్యగానే హఠాత్తుగా
నీలో ఒక తలుపు తెరుచుకుంది. అక్కడ గోడ
లేదు, గోడులేదు, ద్వారంలేదు, దౌవారికుడులేడు.

As in Kafka's Story[42]

All these days, as in a story by Kafka,
you have stood before a door, unable to tell
if it is open or shut, meant for you or another,
whether you may step in or must not even ask.

Lingering all this while at the threshold,
you brooded on the wall. Not until the door shut
did you know it stood open just for you—
as in Kafka's story.

Yet your story holds an ending Kafka never saw:
the moment the outer door was shut,
another opened suddenly within you. There,
there is no wall, no wailing, no door, no doorkeeper.

ఒక సంకోచం, ఒక వ్యాకోచం

భగవంతుడు నీ కోసం తలుపు తెరిచిపట్టుకున్నాడు
నువ్వేమిటింకా మనుషులమధ్యే తప్పిపోతున్నావు.
ఆమె ముఖం అటు తిప్పగానే కృష్ణపక్షం మొదలు
ఇక శరత్కాలచంద్రుడితో సంభాషించే వ్యవధి ఎక్కడ?

యాభయ్యేళ్ళ నీ జీవితం రెండుమాటల్లోకి కుదిస్తే–
ఒక సంకోచం, ఒక వ్యాకోచం: వెరసి ఒక హృదయ
స్పందనం. నీ గుండెతాళం చెవులు మరెవరి చేతుల్లోనో
పెట్టేసాక నీ ఇంటి గుమ్మంముందు నీకే తప్పని ప్రతీక్ష.

పూలు, పడవ, వెన్నెల, వేణువు: సుమధురశబ్దం
ప్రతిఒక్కటీనిన్ను రాచిరంపాన పెడుతున్నది. తెలిమంచు
తెరలమీద తీరా విమానమొకటి నీకోసం వాలే వేళకి
నువ్వొక బాలికతో ఇసుకతో మేడ కట్టుకుంటున్నావు.

A Contraction, an Expansion

God is holding the door open for you—
why are you still getting lost among people?
The moment she turns away, the dark phase begins;
where is time to speak with the bright moon?

Compressed into two words, your fifty years:
a contraction, an expansion—one heartbeat.
Once you hand the keys of your heart to another,
you are left waiting at your own doorstep.

Flowers, boat, moonlight, flute: every sweet word
now saws you in two. And when at last a plane
glides down for you through veils of white mist,
you are building a sandcastle with a girl.

కలచెదిరిపోయాక

ప్రేమవ్యవహారం చిత్రంగా ఉంటుంది, అప్పుడు
మీరెంతో నిరర్థకంగా కాలం గడిపేస్తారు, ఊరికే
మాట్లాడుకుంటారు, ఊరికే పోట్లాడుకుంటారు,
ఆయినా, ఎంతో సార్థకంగా జీవించామనుకుంటారు.

ఇంతలో మీలో ఎవరో ఒకర్నొక తలపు తొలుస్తుంది,
జీవితం సార్థకంగా జీవించాలని కోరికపుడుతుంది,
మీ పరిచయాలు, ఫోన్లు, పనిగంటలు పదిలంగా
చూసుకోదగ్గవనిపిస్తాయి, ప్రలోభనీయమవుతాయి.

అప్పుడు ప్రేమ ఒక్కటే నిరర్థకమనిపిస్తుంది. మీ
స్వాతంత్ర్యాన్ని హరిస్తున్నదనిపిస్తుంది, సాధూ,
ప్రేమ వదిలిపెట్టాక జీవించడానికి మరేమీలేదు,
కలచెదిరిపోయాక, నిద్రకీ, మెలకువకీ తేడాలేదు.

Once the Dream Breaks

The ways of love are strange: while in it,
you spend your time so pointlessly—talking
for nothing, quarreling for nothing—and yet
you feel you have lived most meaningfully.

Meanwhile, a thought gnaws at one of you:
an urge wakes to live a meaningful life;
your contacts, calls, and work hours now seem
worth guarding, and grow seductive.

Then love alone seems pointless, robbing you
of your freedom. Once love is gone, *sadhu*,
nothing is left to live for; once the dream
breaks, waking and sleep are all the same.

ప్రేమోదంతం ముగిసిపోయాక

అంతదాకా వీథిలో మీరిద్దరూ ఆడుకుంటున్నారు
మిమ్మల్ని మీరు మరిచారు,చుట్టూ లోకాన్ని
మర్చిపోయారు. ఇంతలో అమ్మ పిలుస్తోంది,
వస్తానంటూ ఆమె ఇంట్లోకి వెళ్లిపోయింది.

అప్పుడొక డిసెంబరు ముగిసినట్టు, ఒక జనవరి
మొదలైనట్టూ తెలుస్తుంది, వీథికొసదాకా మంచు
తెర కప్పతుంది. అంతదాకా మీరు తిరిగిన దారుల్లో
హేమంతచరణనూపురం శివరంజని వినిపిస్తుంది.

ఇక అలా ఒక ప్రేమోదంతం ముగిసిపోయాక,
ముగిసిందని తెలియడమే గొప్ప ఊరట. అప్పుడు
వార్ అండ్ పీస్ చదివి చలంగారు ఆనుకున్నట్టు
వార్ అండ్ పీస్ పూర్తయిపోయిందని తెలుస్తుంది.

Once the Saga of Love Comes to a Close

Till then, the two of you played in the street,
forgetting yourselves and the world around you.
Then, saying, 'Mother calls, I'll be right back,'
she stepped inside the house and was gone.

It feels like a December ending, a January
beginning; a veil of mist shrouds the street.
Along the paths you walked till then, the anklets
of winter chime in raga *Sivaranjani*[43]

Once a saga of love comes to a close, just
knowing that has ended is a solace:
as Chalam felt after reading *War and Peace*,
all you know is that *War and Peace* is over.

ప్రేమానంతర ప్రపంచం

ప్రేమానంతర ప్రపంచమెట్లా ఉంటుంది? తుపాను
వెలిసిన మర్నాటిలా తెల్లవారుతుందిగాని, తెల్లగా
ఉండదు. చుట్టూ వెలుతురు, ఐనా వెలుగు
ఉండదు, అంతా వున్నట్టే ఉంటుంది, ఏదీ ఉండదు.

సరస్తీరవిహంగాలు, వెండిపూతపూసిన వేసవి
రాత్రులు, దిగంతద్వారానికి తోరణం కట్టిన ఆషాఢ
మేఘమాల, వేపపూల తీపిగాలి గిలిగింతలు
పెట్టిన పీఠభూమి, ఏవి తల్లీ ఆ కవిసమయాలు?

సాయంకాలమైంది.బొరోమంటూ సంధ్యకాంతి.
చేపలుపట్టేవాడు వలమడిచిపెట్టి, పడవ ఒడ్డుకి
లాగి, సముద్రానికి తాళం వేసి వెనక్కి తిరిగాడు.
ఒక ప్రేమ పరిక్రమ ముగిసిందని తెలియడం లేదా?

The Post-Love World

What is the post-love world like? It breaks
like the day after a storm, yet lacks
all whiteness. Light is everywhere, and yet
there is no light; everything is, nothing is.

Water-birds on the shore, silver-gilt summer nights,
the Ashadha rain-clouds hung as festoons
at the horizon's gate, the plateau drenched by the scent
of neem—O Muse, where are those tropes now?

Evening has fallen. The deep hum of twilight.
The fisherman folds his net, pulls his boat
to the shore, locks the sea, and turns back.
Is it not clear the circuit of love has ended?

బతుకు ఫలప్రదం కావడమంటే

> *"Every country is home to one man and exile to another."*
>
> — T.S. Eliot

గుడిమల్కాపూరు మండిలో పండు గుమ్మడిపండు.
స్వక్షేత్రంనుంచి ఎవరో దాన్ని తెంపితీసుకొచ్చారు
నగరివాకిట తొలిసూర్యకాంతిలో తలపోస్తున్నది,
బొడ్డుతాడులాంటి నూగారుతీగని, హేమంతరాత్రిని.

ఇప్పుడు దానికొక ఇల్లులేదు, వాకిలి లేదు,
చుట్టూ దుప్పటి కప్పుకున్న ప్రభాత హేమరశ్మి
ముణగతీసుకున్న నిశ్శబ్దం మాటున కొండరెడ్ల
పెద్దపండుగ తుడుం, బాజా, తుములధ్వని.

దాని శిరసుకి నా శిరసు చేర్చి ముద్దాడేను.
బతుకు ఫలప్రదం కావడమంటే అది. పుట్టిన
చోటు వదిలిపెట్టి ఎక్కడ చేరితే ఆక్కడ ప్రపంచాన్ని
సుసంపన్నం చెయ్యడం, తాను నిశ్శేషం కావడం.

What It Means for Life to Bear Fruit

> *"Every country is home to one man and exile to another."*
>
> — T.S. Eliot[44]

A ripe pumpkin in Gudimalkapur market[45].
Someone plucked it from its native soil,
brought it to the city. In the early sunlight,
it broods on its vine-umbilical, on winter nights.

It has no home now, no courtyard.
Wrapped in the morning's golden blanket,
beneath a submerged silence, you hear
the *tudum*[46] and the drums of the Kondareddis.

I pressed my head to its head and kissed it.
That is what it means for life to bear fruit:
to leave your birthplace, enrich whatever land
you reach, and spend yourself down to nothing.

మట్టికీ, సూర్యుడికీ మధ్య

హిమప్రళయానంతరం బయటపడ్డ పగడపుదుబ్బులా
గండిపేట చెరువు దగ్గర గురివింద తీగ. గాయకుడు
నోరు తెరవగానే స్వరాలు చిందినట్టు, పండి పగిలిన
ప్రతి ఒక్క కాయ ఒక రాగాల గుత్తి, రత్నాలభరిణె.

ఏడాది పొడుగునా నేనెంత అనుభవించానో, ఎండ,
వాన, మంచు, మాధుర్యం, వేదన, వేసట, అయినా
నేనిట్లా పరిణమించలేకపోయాను. నా గుండె కూడా
పగిలిందికానీ, పండలేకపోయిందని తెలుసుకున్నాను.

ఇంత క్రమవికాసం నగరంలో నాకెక్కడా కనిపించలేదు.
మట్టికీ, సూర్యుడికీ మధ్య నడిచిన సంవాదమంతా
ఈ నిరక్షరాస్యలత రాసిపెట్టింది. బహుశా చినవీరభద్రుడు
చినవీరభద్రుడిగా ఎదిగివుంటే ఇట్లాంటిదేదో రాసివుంటాడు.

Between Soil and Sun

Like a coral cluster surfaced after a glacial flood,
the rosary pea creeper at Gandipet tank[47].
Just as notes spill when a singer opens his mouth,
every burst pod is a bunch of ragas, a jewel box.

Through all I endured the whole year—sun, rain,
snow, honey, anguish, weariness—yet I
could not transform like this. I realized:
my heart too weathered, but could not ripen.

I found no such grace in the city;
soil and sun converse in this unlettered creeper.
Had this man grown into a true poet,
he would have yielded just like this.

ఏమి లాభం?

తబ్ హమ్ వైసే, అబ్ హమ్ ఐసే ఇహై జనమ్ కా లాహా..
కబీర్

గోదావరి నా వీథిలోకి మళ్లినట్టు మాఘమాసపుగాలి
ఆకులు రాలుస్తున్న నక్షత్రవృక్షాలమధ్య ఏక్ తార
మీటుకుంటూ తనలోకి తను ప్రయాణిస్తున్న చంద్రుడు.
ఉన్నట్టుండి నాకొక బావుల్ భిక్షుకుణ్ణి కావాలనిపించింది.

అప్పుడు నేనెలా వున్నాను. ఇప్పుడెలా వున్నాను. కబీరు
చెప్పాడని లాభనష్టాలచిట్టా కూడి చూసుకున్నాను.
మొత్తం దివాలా. మా నాన్న నన్ను బళ్లో వేసిన
రోజులు గుర్తొచ్చి నా గుండెనెవరో పిండుతున్నట్టే వుంది.

ఇంతదాకా గడిపిన జీవితం మళ్లా మొదలుపెట్టమన్నా
చేసిన తప్పులే మళ్లా చెయ్యనని హామీలేదు. ఇంత
కాలం ఇన్ని గ్రంథాలు అధ్యయనం చేసి ఏమిలాభం?
ఒక్క గురువు దొరికి ఒక్క దోహానే వల్లెవేయించివుంటే!.

What is the Use?

Tab ham vaishe, ab ham ishe, ihai janam kaa laahaa. .
— Kabir

As if the Godavari turned into my street,
the Magha[48] breeze. Amidst trees like stars
shedding leaves, plucking an *ektara*[49], the moon
travels inward—and I longed to be a Baul monk[50].

How was I then, and how am I now?
Following Kabir, I tallied my life's ledger:
total bankruptcy. The days my father took me
to school return, and my heart is wrung out.

Even if I lived this life again, I have no proof
I would not repeat every mistake. What is the use
of studying countless books for a lifetime?
If only a Guru had made me recite a single *doha*!

చిత్తమణిగే చోటు

ప్రపంచం సింహభాగం ఎంతో ఇరుకు, అక్కడక్కడ
గొప్పవిశాలం. కాని నీ చిత్తమణిగే చోటు మటుకు
ఎక్కడో ఒక్కచోటే. నీ తండ్రినాటిన వేపచెట్టునీడ,
పడవల్లాగా కవితలు కూడా చేరుకునే గోదావరిగట్టు.

ఎండిన కొమ్మలమీద సీతాకోకచిలుకలు వాలినట్టు
లేచిగుళ్లమిలమిల. నవరంగసుందరరూపకం
నర్తించడానికి నడుం బిగిస్తున్నది అడవి. పాదాల
మువ్వలు, రంగులదుస్తులు, చలితసంగీతాధరాలు.

కూరుకుపోయినంతకాలం కూరుకుపోయావు. ఇక
తలెత్తిచూడు. చీకటివిచ్చి వెలుతురు పుట్టే ప్రతి
క్షణం ఒక ఫాల్గుణమాసం. అప్పుడు నిన్ను నువ్వు
విదిలించుకుని నువ్వే కొత్తగా బయటికొస్తావు.

Where the Mind Subsides

Most of the world is narrow, though vast
in places. But where your mind subsides
is anchored in one spot: the neem your father
planted, the Godavari bank where poems dock.

Like butterflies alighting on parched boughs,
tender new leaves gleam. The forest draws
its curtains open for a dance—anklets ringing,
attire colorful, and, a song stirring on its lips.

You sank deep for ages. Now lift
your head. Every moment light breaks f
is your season of spring, your month of birth.
Shake yourself free, and step out afresh.

గగనానికి, ఇలకు

గగనానికి, ఇలకు బహుదూరమన్నదే నిన్ను
బాధిస్తున్నది. రెక్కలు సిద్ధం చేసుకుని తీరా
ఎగిరిపోయే సమయానికి మట్టిమీంచి రేగేగాలి
ఏ జ్ఞాపకాన్నో దారం కట్టి వెనక్కి లాగుతుంది.

జయాపజయాలమధ్య నువ్వు జూదమాడినందుకు
ప్రవాసక్లేశమే కాదు, ఘోరసమరమూ తప్పలేదు
తీరా విమానం ఎక్కబోయేవేళకి, తోకాడించుకుంటూ
ఎక్కణ్ణుంచి వచ్చిందో ఒక కుక్క, నిన్నాపేసింది.

తొంభైతొమ్మిది శాతం ఈ లోకంనుంచి బయట
పడ్డావు, మిగిలిందొక్క శాతమే అనుకున్నావా
ఇప్పుడు తెలుస్తున్నది నూటికి ఒక్కపాలు చాలు
మొత్తం నీ అస్తిత్వాన్ని వెనక్కి గుంజెయ్యడానికి.

Between Earth and Heaven

That heaven is so far from earth—
this is what troubles you. Just as you ready
your wings to fly, a breeze from the dust
ties a string of memory and pulls you back.

For gambling between victory and defeat,
you could not escape exile nor a fierce war.
Just when you were about to board the plane,
a stray dog wagged its tail and stopped you.

You thought you escaped ninety-nine percent
of this world, with only one left. Now you know
that a single percent is more than enough
to pull you fully right back down.

ఔషధం నువ్వు సేవించాలి

పెదబ్రహ్మదేవం గ్రామం. ఆకుపచ్చ ఆరబోసిన
పొలాలు. ఏ ప్రాచీనతమిళకవి కన్నకలనో
చాళుక్యులనాటిదొక శివాలయం. పూలకొలను.
తెలినీలిమంచుతెరలవెనక తొలిసంజెహారతి.

ఎన్ని సుందరస్థలాలు సందర్శించు. ప్రతిఒక్క
చోటా నీ భ్రాంతిమయఛాయ. నీ వేదన సరే,
నిన్ను నమ్మినవాళ్ల వేదన? ఇట్లాంటిబంధమే
శివుణ్ణిక్కడ కట్టిపడేసిందనుకుంటాను

ఇక నా సంగతి? ఎందుకు పుట్టాను?ఎక్కడికి
చేరాను? మళ్లా ఇప్పుడెటు పయనిస్తున్నాను?
ఒకటిమటుకు అర్థమైంది. నిన్ను ప్రేమించినవాళ్ల
రుగ్మత తొలగాలంటే ఔషధం నువ్వే సేవించాలి.

You Must Drink the Medicine

Pedabrahmadevam[51] village. Fields
flooded by green, a Chalukya shrine
like a Tamil poet's dream, a lotus pond,
and dawn, an arati behind the veil of mist.

Roam wherever you please, but everywhere
lies the shadow of your delusion. Your suffering
is one thing—what of those who love you?
This is what bound Shiva here, I think.

And my own case? Why was I born, where
did I arrive, and where am I traveling now?
Only one thing is clear: to heal your
loved ones' pain, you must drink the medicine.

మెరుగైన బేరం

"Actually I put him on a scale before I bought him."

— Mirabai

నన్ను కొనాలని ఎందరో చూసారు, కొన్నిసార్లు
నేనే ఎవరో ఒకరికి అమ్ముడుపోవాలనుకున్నాను.
నవనవలాడే కూరగాయలు చూడగానే సంత
గుర్తొచ్చినట్టు నేనెక్కడుంటే అక్కడే విపణి ప్రత్యక్షం.

క్రయవిక్రయాల మధ్య కూరుకుపోయినప్పుడల్లా
ఒక పచ్చదనం నా పక్కన నిలబడి 'నువ్వు
పుట్టకముందే నిన్ను కొనేసుకున్నాను, తెలుసా'
అంటుంది. పువ్వుపూసేలోపే తుమ్మెదచేరినట్టు.

మా అమ్మ కడుపులో ఉండగానే వేపపూలగాలికి
అమ్ముడుపోవడం ఎంతమంచిదైంది! దీర్ఘకాలం
లెక్కలు వేసి చూసాను. ఈ జన్మకి ఇంతకన్నా
మెరుగైన బేరం మరొకటి ఉండదనుకుంటాను.

A Better Bargain

"Actually I put him on a scale before I bought him."

— Mirabai[52]

Many tried to buy me; sometimes I wanted
to sell myself. Like fresh vegetables
recall the market, wherever I am
a marketplace instantly flashes forth.

Whenever I am trapped in buying and selling,
a greenness stands beside me and whispers:
"I bought you even before you were born."
Like a bee reaching the bud before it blooms.

How fortunate I was sold to the neem breeze
while still in my mother's womb! I tallied
the long accounts. For this entire life,
I know there is no better bargain.

నా ఆరాటమిదే

ఒకప్పుడు ఫ్లోరెన్సు నగరంలో ఒక శిలపడిఉండేది, ఎవరో శిల్పి దాన్నొక శిల్పంగా మలచలేక వదిలేసాడు, మానవ శరీరవేత్త, మాంత్రికుడు మైకెలాంజిలో అహర్నిశలు దాంతో ఏం సంభాషించాడో, ఒకనాటికి డేవిడ్ మేల్కొన్నాడు.

పడివున్నాను నేనిట్లా ఈ నగరంలో, తిరస్కృతశిలగా. వెతుక్కుంటున్నాను నన్నొక శిల్పంగా మేల్కొల్పే హస్తాల కోసం. ప్రాచీనబ్రాహ్మీలిపి శాసనంలాంటి నన్నుచదివి నా ఆత్మరహస్యం నలుగురికీ వెల్లడించే వాక్కుకోసం.

అడిగారట ఫ్లోరెన్సువాసులు మైకెలాంజిలోని, మేం రోజూ చూసే శిలనే ప్రవక్తగా నువ్వెట్లా మలిచావని. దాన్లో ఏది డేవిడ్ కాదో దాన్ని చెక్కేసానన్నాడతడు. నా ఆరాటమిదే, నాలో ఏది చినవీరభద్రుడు కాదో దాన్ని తొలగించాలని.

This is My Yearning

Once a stone lay discarded in Florence,
abandoned by sculptors who failed. Through secret,
sleepless dialogues with Michelangelo[53],
one day David awoke from that marble.

I lie here in this city, a rejected rock,
waiting for hands that can shape me, a tongue
to read me like an ancient rock script
and speak the secret hidden in my soul.

They asked Michelangelo how he carved
a prophet from the stone they saw each day.
"I simply chipped away what was not David,"
he said. My yearning is to chisel away
whatever in me is not my true self.

Notes

1. Bulleh Shah: Hazrat Bulleh Shah (1680–1757), a revered Punjabi Sufi poet and humanist whose mystical *kafis* critique orthodox dogmas and express passionate spiritual yearning.

2. Kabir: A 15th-century mystic poet and saint of the Bhakti and Sufi traditions whose bold vernacular couplets strip away ritualistic hypocrisy to reveal unmediated inner truth.

3. Phalguna: The eleventh month in the Hindu lunar calendar (corresponding to February–March), marking the transition into spring and the arrival of Holi.

4. Madurai to Chennai: Refers to the two major cultural and historical hubs of Tamil Nadu—Madurai (the ancient seat of Tamil literary academies and classical heritage) and Chennai (the modern capital), symbolizing the geographical and chronological span through which classical literature has been preserved.

5. Madhumalati: The Rangoon creeper (*Combretum indicum*), bearing fragrant clusters of pink and white flowers, deeply associated with nostalgic domestic memories of Indian courtyards and verandas.

6. Antonio Machado: (1875–1939) One of Spain's most celebrated modernist poets, renowned for his meditative lyricism, deep exploration of landscape, memory, and the quiet melancholia of passing time.

7. Samala Sadasiva: (1928–2012) A distinguished Telugu scholar, writer, and musicologist from Adilabad, renowned for his deep mastery of Urdu, Persian, Sanskrit, and Hindustani classical music, and his translations of Sufi poetry.

8. Radif & Qafiya: Technical terms in classical Persian, Urdu, and Arabic poetry denoting the repeating refrain (*radif*) and the rhyming word (*qafiya*) that precede it.

9. **Chinua Achebe:** (1930–2013) The celebrated Nigerian novelist and author of *Things Fall Apart*, whose work chronicled the impact of

colonialism on traditional Igbo society and the tragedy of dying indigenous cultures.

10. Kakarapadu & Jagaralamma: Kakarapadu, a tribal village where a weekly shandy used to take place, and Jagaralamma, the village deity (*grama devata*) of my native village.

11. Maddi & Badisa: Indigenous trees of the Eastern Ghats and Andhra forests (*Terminalia arjuna* and *Mitragyna parvifolia*).

12. Konda Reddi: A designated Particularly Vulnerable Tribal Group (PVTG) inhabiting the hilly forest tracts along the Godavari river basin in Andhra Pradesh.

13. Kanuga: The Indian beech tree (*Millettia pinnata*), valued for its fragrant pale flowers and dense shade along rural roads and streams.

14. Chalam & Souris: Gudipati Venkata Chalam (1894–1979), a revolutionary modern Telugu writer whose radical social philosophy championed women's freedom, and Souris, his eldest daughter and an ardent spiritual seeker, who later came to be revered as a Master.

15. Harilal Gandhi: (1888–1948) The eldest son of Mahatma Gandhi, whose strained and tragic relationship with his father became a poignant symbol of the personal sacrifices exacted by public martyrdom.

16. Tripura: Rayasam Tripurantakeswara Rao (1928–2013), writing under the pen name Tripura, was a reclusive modern Telugu poet renowned for his short stories and poetry of psychological introspection.

17. Claudio Abbado: (1933–2014) The legendary Italian conductor whose interpretation of classical symphonic masterworks, particularly Beethoven, is celebrated for its crystalline clarity, lyricism, and structural transparency.

18. Ismail: Mohammad Ismail (1928–2003), a celebrated modern Telugu poet whose poetry transformed the quiet, ordinary details of domestic life, nature, and coastal landscapes into exquisite moments of lyrical contemplation.

19. Vakalapudi: A coastal village and beach near Kakinada in Andhra Pradesh, immortalized in modern Telugu poetry by Ismail.

20. Hafez: Khwāja Shams-ud-Dīn Muhammad Hāfez-e Shīrāzī (1425–1390), the peerless 14th-century Persian lyric poet whose *Ghazals* celebrate divine love and spiritual ecstasy.

21. Gopis: The cowherd maidens of Vraja in Hindu mythology, renowned for their absolute, transcendent devotion.

22. Bhadrapada: The sixth month of the Hindu lunar calendar (corresponding to August–September).

23. Van Gogh: Vincent van Gogh (1853–1890), the Dutch post-impressionist painter whose turbulent life, asylum period in Saint-Rémy, and visionary landscapes transformed emotional intensity into vibrant color and swirling movement.

24. Fariduddin Attar: (c. 1145–1221) A renowned Persian Sufi poet and mystic from Nishapur, celebrated for his masterwork *The Conference of the Birds* (*Mantiq al-Tayr*), an allegorical epic describing the spiritual journey of souls seeking the divine Simorgh.

25. Siris: The Siris tree (*Albizia lebbeck*), valued for its fragrant, pom-pom-like blossoms and delicate shade.

26. Bashō: Matsuo Bashō (1644–1694), the master poet of the Edo period who elevated the Japanese haiku to a profound spiritual art through his travels, closeness to nature, and life of serene detachment.

27. Mount Fuji: The sacred stratovolcano in Japan, a central motif in classical Japanese art, poetry, and pilgrimage.

28. Laburnum: The laburnum tree, known for its brilliant cascading golden-yellow floral clusters (*Cassia fistula* or Indian laburnum).

29. Meng Haoran: (689–740) A celebrated High Tang dynasty Chinese poet renowned for his serene, nature-focused verse and quiet reclusion in the mountains, deeply admired by contemporaries like Li Po.

30. German-silver bowls: Traditional utensils commonly found stored on lofts (*madi*) in traditional Telugu homes.

31. Veena: A traditional Indian plucked string instrument of antiquity, celebrated in classical mythology and music as the instrument of Goddess Saraswati.

32. Khond: An indigenous Central and Eastern Indian tribal community (alongside the Konda Reddis), known for their deep-rooted forest traditions and cultural heritage.

33. Bireswar Sen: (1897–1974) An acclaimed Indian painter known for his exquisitely small-scale, deeply atmospheric landscapes that capture vast moods of nature through subtle washes of color and light.

34. Payne's grey: A dark grey watercolor mixing pigment traditionally used by artists to create deep atmospheric shadows, dusk tones, and storm clouds.

35. Mir: Mir Taqi Mir (1723–1810), one of the principal architects of the Urdu language and ghazal tradition, celebrated for his deeply poignant, melancholic verses of love and existential longing.

36. Osman Sagar: A historic artificial lake and reservoir near Hyderabad, created by damming the Musi River.

37. Pongamia: The Indian beech tree (*Pongamia pinnata*).

38. Gatha Sattasai: (The 700 Gathas) An ancient collection of Prakrit lyric poetry compiled by the Satavahana king Hala around the 1st century CE, capturing the rustic life, love, and natural beauty of the Deccan plateau.

39. Chughtai: Abdur Rahman Chughtai (1894–1975), a renowned Pakistani painter noted for his distinctive watercolor style blending Mughal art traditions, Art Nouveau, and Islamic motifs.

40. **Tomas Tranströmer:** (1931–2015) The Swedish poet and Nobel laureate celebrated for his mastery of translucent imagery and the metaphorical alchemy that connects the quotidian world with vast spiritual horizons.

41. Rembrandt: Rembrandt van Rijn (1606–1669), the pre-eminent Dutch Golden Age painter and master of light and shadow, celebrated for his profound psychological insight and deeply human portrayals of biblical and mythological scenes.

42. Kafka's Story: An allusion to the parable "Before the Law" from Franz Kafka's novel *The Trial*.

43. Sivaranjani: A haunting, deeply evocative Carnatic and Hindustani raga traditionally associated with pathos, longing, and twilight moods.

44. T.S. Eliot: Thomas Stearns Eliot (1888–1965), the Anglo-American modernist poet, essayist, and literary critic.

45. Gudimalkapur: A vibrant flower and vegetable wholesale market in Hyderabad where rural produce meets the urban bustle.

46. Tudum: A traditional percussion instrument (drum) used by the Konda Reddi and other tribal communities in Andhra Pradesh.

47. Gandipet tank: Osman Sagar (commonly known as Gandipet), a historic reservoir near Hyderabad nestled amid scenic boulder-strewn terrain and native flora.

48. Magha: The tenth month of the Hindu lunar calendar (corresponding to January–February), associated with winter morning mists and crisp evening breezes.

49. Ektara: A traditional single-stringed plucked musical instrument used by wandering minstrels, Sufi faqirs, and Baul singers.

50. Baul: The ecstatic mystic minstrels of Bengal whose itinerant songs celebrate divine love, inner freedom, and the rejection of orthodox ritualism.

51. Pedabrahmadevam and Chalukya shrine : A historic village in Andhra Pradesh and a monument reflecting the temple-building style of the Eastern Chalukya dynasties, noted for intricate sculpture and sculptural harmony.

52. Mirabai: A 16th-century Hindu mystic poet and devotee of Lord Krishna whose lyrical bhajans express unswerving, rapturous devotion, transforming intense personal longing into a universal language of spiritual surrender.

53. Michelangelo: Michelangelo Buonarroti (1475–1564), the supreme Italian High Renaissance sculptor, painter, and architect whose monumental masterpiece *David* (carved from a discarded block of marble) symbolizes the ultimate realization of inner form. ●

Vadrevu Ch Veerabhadrudu

THE SECRET HIEROGLYPH

Selected Poems from *Neetirangula Chitram*

Vadrevu Ch Veerabhadrudu (b. 1962) is a distinguished Telugu poet, translator, and civil servant whose life has been a rare bridge between the rigorous demands of public administration and the quiet, luminous sanctuary of the lyric art. Author and translator of over 80 books, he has profoundly enriched the Telugu literary consciousness through his deep engagement with world literature and classical philosophy.

In this landmark collection of 62 self-translated poems, *The Secret Hieroglyph*, Veerabhadrudu presents a mature distillation of a lifetime's gaze. Shedding all decorative rhetoric, these poems explore the delicate borderland between memory and awakening, urban solitude and ancestral earth. From the scent of neem blossoms in the Eastern Ghats to the quiet watch of dawn beside the city window, these verses trace the subtle movements of the soul—where the ordinary becomes sacred and every breath is a quiet act of devotion.

More than a gathering of poems, this volume offers a shaded arbor for the wandering spirit—a sanctuary where the guiding care of the father, the silent, whole grace of the mother's toil, the voice of the koel, and the eternal turning of the seasons converge. It is a profound ledger of grace, honoring the soil that shaped him and celebrating the serene stillness found when the seeker at last becomes the witness.